# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






సంపుటి:01 సంచిక:12 ఆదివారం నవంబర్ 17, 2024 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :10 వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana


# ఆహా పత్రికల ప్రదర్శన ఉందా..!

### ఆశ్చర్యం వ్యక్తం చేసిన ఐ&పీఆర్ మంత్రి

### అయితే కచ్చితంగా వస్తా.. వాస్తవాలు తెలుసుకుంటాం..

### పత్రికా సంపాదకులతో మంత్రి సారథి ..

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

అదేమిటీ పత్రికల ప్రదర్శన నా ..గతంలో ఎన్నడూ వినలేదు. .చూడ లేదనుకుంటా...అయితే అదేమిటో చూస్తా అన్ని వివరాలు తెలుసుకుంటానని సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. సచివాలయంలో ని మంత్రి కార్యాల యంలో ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సం ఘం మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్రస్థాయి పత్రికల ఎడిటర్స్ ఆత్మీయ సమావేశం ఈ నెల 24వతేదిన విజయవాడ గాంధీనగర్ గ్రంధాలయ ప్రాంగణంలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా రావాలని మంత్రిని కోరగా ఆయన స్పందిస్తూ ఇలాంటి





కార్యక్రమాలు చేయడం చాలా సంతోశించ దగ్గ విషయ మని ఆయన కొనియాడారు. సమావేశా లు నిర్వహించి ఏదో ఒక కొత్త మార్పు దిశగా అడుగులు వేయడం ఆది కూడా పత్రికల ప్రదర్శన అనేది కొత్త అంశమని తప్పక హాజరై నిశితంగా పరిశీలించి తాము ఏ విదంగా పత్రికలకు అండగా ఉండాలో చూస్తామని మంత్రి పార్థ సారథి తెలియ జేశారు.ఈ కార్యక్ర మంలో అధ్యక్షుడు కూర్మ ప్రసాద్ బాబు,ప్రధాన కార్యదర్శి రామమోహన్ రెడ్డి,సీనియర్ పాత్రికేయులు శ్రీరామ్ యాదవ్,గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

### శభాష్ ...ఇది గొప్ప కార్యక్రమం.. మునిసిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర...

పత్రికా సమావేశాలు చూసాము కానీ రాష్ట్ర స్థాయిలో ఉన్న అన్ని పత్రికల ఎడిటర్స్ ఒకే చోట సమావేశం అయ్యి ఒక విధానాన్ని పాటించే విధంగా ముందుకు తీసుక వెళ్లే కార్యక్రమం నిర్వహించడం శుభపరిణామని విజ యవాడ మునిసిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు.శనివారం ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం ఆధ్వర్యంలో ఆయన్ని మర్యాదపూర్వం కంగా కలిసి ఈ నెల 24వతేది జరగబోవు రాష్ట్ర స్థాయి పత్రికా సంపాదకుల ఆత్మీయ సమా వేశం కు ఆయన్ను ఆహ్వానించగా ఆయన పై విధంగా అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కూర్మ ప్రసాద్ బాబు,ప్రధాన కార్యదర్శి రామమోహన్ రెడ్డి,సీనియర్ పాత్రి కేయులు శ్రీరామ్ యాదవ్, గణపతి రావు, శ్రీనివాస్ , రాజా, మన్మధ రావు తదితరులు పాల్గొన్నారు.

# జీరో అవర్‌పై అసెంబ్లీలో వాదోపవాదాలు

అసెంబ్లీలో జీరో అవర్‌పై వాదోపవాదాలు జరిగాయి. ఇది డ్రైవర్ లేని కారులా తయారైందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అసహనం వ్యక్తం చేయగా.. సమస్యలు తాను రాసుకుంటున్నట్లు మంత్రి అచ్చెన్న తెలిపారు.



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అసెంబ్లీలో శనివారం ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. జీరో అవర్‌పై శాసనసభలో వాదోపవాదాలు జరిగాయి. జీరో అవర్ డ్రైవర్ లేని కారులా తయారైందని టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు ప్రస్తావిస్తోన్న సమస్యలను మంత్రులెవరు రాసుకుంటున్నారో తెలియడం లేదని ఆరోపించారు. దీనిపై స్పందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు మంత్రులు సమస్యలు రాసుకుంటున్నారని.. నిండు సభలో అసత్యాలు మాట్లాడకూడదని చెప్పారు. ఈ క్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. సమ స్య లను తాను రాసుకుంటున్నానని తెలిపారు. అవి పరిష్కరించిన తర్వాత సభ్యులకు సమాచారం ఇస్తామని అన్నారు. దీనిపై ఎవరికీ ఎలాంటి అనుమానాలు వద్దని స్పష్టం చేశారు.

మిగతా 2లో

# షెడ్యూల్ విడుదల కాకముందే వారికి న్యాయం చేయండి : వైఎస్ షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-



ఆంధ్రప్రదేశ్ లో గ్రూపు-2, డిప్యూటీ ఈవో పోస్టుల ఎంపికలో అనుసరించిన విధానాన్ని గ్రూపు-1 పోస్టుల్లో కూడా పాటించాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఉద్యోగ అభ్యర్థుల సమస్యలపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలోని గ్రూపు-1 అభ్యర్థుల పక్షాన మరోసారి సీఎం చంద్రబాబుని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. 1:100 విధానాన్ని గ్రూపు-1 మెయిన్స్ కి సైతం పరిగణలోకి తీసుకోవాలని కోరారు.

మిగతా 2లో

# ఏపీలో కొత్తగా ఆరు చోట్ల ఎయిర్ పోర్టులు..!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ లో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణం పై దృష్టి సారించింది. రాష్ట్రంలో ఆరు చోట్ల ఎయిర్ ఫోర్టుల నిర్మాణానికి ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఆ మేరకు నిధులు కూడా కేటాయించింది. ఫిజిబిలిటి అధ్యయనం కోసం ప్రభుత్వం రూ.1.92కోట్లను విడుదల చేసింది.

మిగతా 2లో

# చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు కన్నుమూత

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-



ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు కన్ను మూశారు. ఆయన గత కొంతకాలంగా . అనారోగ్యంతో బాధపడుతున్నారు.. దీంతో హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో గత వారం రోజుల నుంచి చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత విష మించింది. దీంతో కొద్దిసేపటి క్రితం ఆయన మరణించారు. నారా రామ్మూర్తినాయుడు 1952లో నారా కర్జూరనాయుడు, అమ్మణమ్మ దంపతుల రెండో సంతానంగా జన్మించారు. రామ్మూర్తి నాయుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిలో ఒకరు హీరో రోహిత్ కాగా.. మరొకరు నారా గిరీష్. రామ్మూర్తి నాయుడు 1994లో చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత అనారోగ్య కారణాల దృష్ట్యా రాజకీయాలకు దూరమై ఇంటికే పరిమిత మయ్యారు రామ్మూర్తి నాయుడు.

### మా నుంచి దూరమై... మా కుటుంబంలో ఎంతో విషాదం నింపాడు: చంద్రబాబు

2



# నేను మహారాష్ట్ర వచ్చింది ఓట్లు అడిగేందుకు కాదు

### మహారాష్ట్రలో ఎన్డీయే అభ్యర్థుల తరపున పవన్ కల్యాణ్ఎ న్నికల ప్రచారం

ముంబై:దేశాన్ని విచ్ఛిన్నం చేద్దామని హైదరాబాద్ నుంచి కొంత మంది వచ్చి మాకు 15 నిమిషాలు ఇవ్వండి అని కథలు చెప్పారని.. పాత బస్తీలో కూర్చుని పోలీసు లు 15 నిమిషాలు కళ్లు మూసుకుంటే హిందువులకు మేమేంటో చూపిస్తాం అంటా రని.. ఇది చత్రపతి శివాజీ పుట్టిన నేల, మా సహనం పరీక్షించకండని పవన్ హెచ్చరికలు జారీ చేశారు.మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా డేగ్లూర్ సభలో జన సేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రసం గించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్య లు చేశారు. ఇక్కడికి కేవలం ఓట్లు అడగడానికి రాలేదు. ఎందరో మహనీయులు పుట్టిన నేల, ఎందరో సాధువులు నడిచిన నేల, మహాను భావులు ఉన్న నేల మీద గౌరవం తెలపడా నికి వచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కర్మ భూమిగా నిలచిన గొప్ప భూమిపై గౌరవం తెలపడానికి వచ్చాను. రాజ మాత జీజీయా భాయ్ నేర్పిన విలువలతో ఈ నేలకు మనస్ఫూర్తిగా నమస్క రించడానికి వచ్చానన్నారు. జనసేన ఏడు సిద్ధాంతాల్లో ఒకటైన ప్రాంతీయతను విస్మ రించని జాతీయ వాదం అనే సిద్ధాం తానికి బాలాసాహెబ్ స్ఫూర్తి. ఏ విషయాన్ని అయినా ధైర్యంగా చెప్పడం.. నిర్మోహమాటంగా నిక్కచ్చిగా ఉండడం. అధికారంతో సంబంధం లేకుండా మన సిద్ధాంతాలకు బలంగా కట్టుబడి






ఉండడం బాలా సాహెబ్ ఠాక్రే గారి నుంచి నేర్చుకున్నానన్నారు.

గడచిన పదేళ్లుగా దేశంలో ఎన్డీఏ పాలనను గమనిస్తే ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్ కనబడుతుంది. దివ్య రామమందిరంతో అలంకరించిన ఆయోధ్య కనబడుతుంది. ప్రపంచ పటంపై.. తిరంగా రెపరెపలాడుతూ కనబడుతోందన్నారు. ఎన్డీఏ పాలనలో దేశ నలూములలను కలిపే రహదారులు కనిపిస్తున్నాయి. పల్లెపల్లెకు విస్తరించిన రోడ్లు కనబడు తోంది. గడచిన పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం 25 కోట్ల మంది భారతీయలను పేదరికం నుంచి విముక్తి చేసింది. 4 కోట్ల రైతులకు పంట బీమా అందించింది. పీఎం కిసాన్ ద్వారా 12 కోట్ల మందికి లబ్ది చేకూరింది. ముద్ర యోజన ద్వారా 30 కోట్ల మంది ఆడబిడ్డలకు చేయూత ఇచ్చింది. గత పదేళ్లలో హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా నితిన్ గడ్కరీ 11 వేల కిలోమీటర్ల రహదారులు నిర్మించారు. మహారాష్ట్రలోని నాగ్ పూర్ నుంచి థానే వరకు 701 కిలోమీటర్ల సమృద్ధి మహామార్గాన్ని నిర్మిం చారు. ఇది మహారాష్ట్ర నవనిర్మాణంలో కీలక ఘట్టం.

మిగతా 2లో

# సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయాలి

### -చేయని తప్పునకు 53 రోజుల జైలు శిక్ష
### -జైలు జీవితం పట్టుదల పెరిగేలా చేసింది
### -'తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్'
### -ప్రతి వ్యక్తికి మరింత మెరుగైన సేవలు
### -ఈ యుగంలో సమాచారమే పెద్ద నిధి
### -స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు.. ఎక్కడున్నా విధులు నిర్వహించవచ్చు
### -లీడర్ షిప్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు



న్యూ ఢిల్లీ :సామాజిక మాధ్యమాల్లో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. వ్యక్తిత్వ హననానికి పాల్పడడం దారుణమని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ఢిల్లీలో పర్యటిం చిన ఆయన ఓ జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన లీడర్ షిప్ సమ్మిట్‌లో పాల్గొ న్నారు. ప్రజల కోసం పని చేసిన తనను అక్రమ కేసులు పెట్టి వేధించారని.. చెయ్యని తప్పునకు 53 రోజులు జైలు శిక్ష అనుభవిం చానని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా తాను ఎక్కడా నిరాశకు గురి కాలేదని.. ధైర్యం కోల్పోలేదన్నారు. 53 రోజుల జైలు జీవితం మరింత పట్టుదల పెరిగేలా చేసిందని, ఆ పట్టుదలనే ప్రజలకు సేవ చేయడానికి ఉపయోగిస్తున్నానని అన్నారు. 'సోషల్ మీడియాలో మహిళలను కించపరి చేలా పోస్టులు పెడుతున్నారు. మమ్మల్ని మాత్రమే కాదు.. సొంత తల్లి, చెల్లిని కూడా బూతులు తిట్టిస్తున్న వాళ్లని ఏం చేయాలి.?. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకూడదంటే ఎలా.?. సోషల్ మీడియాలో మహిళల్ని వేధించే వారిని ఎలా నియంత్రిం చాలనే అంశంపై తీవ్ర స్థాయిలో చర్చ జరగాలి. సామాజిక మాధ్య మాల్లో వేధించే సైకోలను నియం త్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.' అని పేర్కొన్నారు.దేశం లోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని తీసుకొ స్తున్నామని.. దీని ద్వారా ప్రజల కు నేరుగా, సులువుగా మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చంద్రబాబు తెలిపా రు. 'ఏపీ అన్ని రంగాల్లో అగ్రభాగాన నెంబర్ వన్‌గా ఉండాలనేదే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఏఐ, డీప్ టెక్నాలజీలను ఉపయోగించి అన్ని రంగాల్లో పరిష్కారాలు సాధించవచ్చు. స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలో ఏ మూల ఉన్నా మన పనులు మనం చేసుకుంటూ పోవచ్చు.' అని పేర్కొన్నారు.'భారతదేశంలో 145 కోట్ల జనాభా ఉంది. పాపులేషన్ మేనేజ్మెంట్ చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు. మనం ప్రణాళికాబద్ధంగా అమల్లోకి తీసుకువస్తే.. 30 - 40 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలో అన్ని మూలలకు వెళ్లి పని చేసి దేశానికి ఆదాయం తీసుకొస్తారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## షెడ్యూల్ విడుదల కాకముందే వారికి న్యాయం చేయండి : వైఎస్ షర్మిల

మొదటిపేజీ తరువాయి
అదేవిధంగా జీవో నెంబర్ 5 ప్రకారం.. 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసే అధికారం APPSCకి ఉందని.. ఆ అధికారాన్ని ఉపయోగించి రేషియో ప్రకారమే అవకాశం ఇవ్వమని అడగడంలో న్యాయం ఉందని తెలిపారు. 89 పోస్టులకు మీరు ఇచ్చిన 1:50 రేషియో ద్వారా 4450 మంది మెయిన్స్ కి అర్హత పొందారని.. 1:100 రేషియో ప్రకారం.. 4450 మందికి అవకాశం దక్కుతుందని అభ్యర్థులు ఆశ పడుతున్నట్లు తెలిపారు.

గ్రూపు2, గ్రూపు1 పరీక్షల మధ్య సమయం తక్కువగా ఉండటం సిలబస్ మధ్య వ్యత్యాసం కొత్త సిలబస్ అని చెప్పి పాత సిలబస్ లోనే పరీక్షలు నిర్వహించడం వంటి కారణాలతో నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు షర్మిల.

## సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయాలి

మొదటిపేజీ తరువాయి
ఒకప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిబంధనలు పెట్టాను. ఇప్పుడు ఆ నిబంధన తొలగించి.. కనీసం ఇద్దరు పిల్లలుంటే తప్ప పోటీకి అర్హత లేదని పెట్టాలని చెబుతున్నా. మానవ వనరులు, నైపుణ్యాల అభివృద్ధి జరగాలి. అందుకు అనుగుణంగా పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ కల్పన జరగాలి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఒకటో తరగతి నుంచే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి.' అని చంద్రబాబు పేర్కొన్నారు.'ఏపీలో 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నాం. రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తితో పాటు.. ఎన్డీయే కూటమిపై జనానికి భరోసా కలిగింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని మేం ముందే ఊహించాం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 93 శాతం సీట్లు కూటమికి ప్రజలు ఇచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కల్యాణ్ 3 పార్టీలను కలిపారు. కూటమిలో ఎలాంటి సమస్యలు లేవు. అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతున్నాం. మా కూటమి దీర్ఘకాలం కొనసాగుతుంది.' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## నేను మహారాష్ట్ర వచ్చింది ఓట్లు అడిగేందుకు కాదు

మొదటిపేజీ తరువాయి
2028 లోపు మహారాష్ట్రను లక్ష కోట్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే క్రమంలో ఇలాంటి గొప్ప అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. భారత దేశాన్ని ఐదు లక్షల ట్రిలియన్ల జీడీపీతో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మహారాష్ట్ర కీలక పాత్ర పోషించబోతోందని తెలిపారు. మహా రాష్ట్ర చరిత్రను చూస్తే ఎంతో మంది సనాతన ధర్మాన్ని రక్షించేందుకు కృషి చేశారు. అలాంటి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో పాల్గర్ లో సాధువులు వేడుకున్నా వదల కుండా చంపేశారు. విశాల్ ఘడ్ చారిత్రక ఖిల్లాను ఆక్రమించారు. ఒక వర్గం ప్రజలను శాంతింపచేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. మనకి కావాల్సింది ఇలాంటి ప్రభుత్వాలు కాదు. సాధువుల్ని, సంతవుల్ని, సనాతన ధర్మాన్ని కాపాడే ప్రభుత్వం మనకు కావాలి. మహారాష్ట్ర వ్యాప్తంగా చత్రపతి శివాజీ మహారాజ్ పోరాడిన దుర్గాలన్నీ దక్షిణ భారతాన్ని హిమాలయ పర్వతంలా కాపా డాయి. ఆక్రమణ దారుల్ని రానివ్వకుండా చేశాయి. దీంతో దక్షిణ దేశంలో దేవాలయా లు కూల్చలేకపోయారు. దానికి నేను మహా రాష్ట్ర నేల, వీరులకి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. విశాల్ ఘఢ్ ఖిల్లా అన్యాక్రాంతం అయిపోయింది. ఆక్రమణదారులు కైవసం చేసుకున్నారు. చత్రపతి శివాజీ పోరాడింది వీరి మీదే. ఇప్పుడు మరోసారి పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం మరాఠా భాష, సంస్కృతి కోసం మనమంతా కలసి పని చేయాలని పవన్ పిలుపునిచ్చారు.

## మా నుంచి దూరమై... మా కుటుంబంలో ఎంతో విషాదం నింపాడు: చంద్రబాబు

**తమ్ముడు రామ్మూర్తి పార్థివదేహాన్ని చూసి చలించిపోయిన చంద్రబాబు**
**తనను విడిచి వెళ్లిపోయాడంటూ ఆవేదన**
**పరిపూర్ణ మనసుతో ప్రజలకు సేవ చేశాడని వ్యాఖ్య**




ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:- తన తమ్ముడు నారా రామ్మూర్తినాయుడు మరణంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాసేపటి క్రితం హైదరాబాద్ గచ్చిబౌలిలో ఉన్న ఏఐజీ ఆసుపత్రికి చేరుకున్న చంద్రబాబు... తన తమ్ముడి పార్థివదేహానికి నివాళి అర్పించారు. నిర్జీవంగా ఉన్న తమ్ముడిని చూసి చలించిపోయారు. అనంతరం చంద్రబాబు మాట్లాడు తూ... తమ్ముడు రామ్మూర్తినాయుడు తనను విడిచి వెళ్లిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమ నుంచి దూరమై కుటుంబంలో ఎంతో విషాదాన్ని నింపాడని చెప్పారు. ప్రజా జీవితంలో పరిపూర్ణ మనసుతో ప్రజలకు సేవ చేశాడని అన్నారు. తమ్ముడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని చెప్పారు. మరోవైపు రామ్మూర్తినాయుడు భౌతికకాయాన్ని స్వగ్రామం నారావారిపల్లెకు తరలించేందుకు కుటుంబసభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. నారావారిపల్లెలో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. రామ్మూర్తి మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు.



## ఏపీలో కొత్తగా ఆరు చోట్ల ఎయిర్ పోర్టులు..!

మొదటిపేజీ తరువాయి
కుప్పం, శ్రీకాకుళం, నాగార్జున సాగర్, ఒంగోలు, తాడెపల్లిగూడెం, తుని-అన్నవరం ప్రాంతాలలో ఎయిర్ ఫోర్టులు నిర్మించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.
కుప్పంలో 1,501 ఎకరాలు, నాగార్జున సాగర్ సమీపంలో 1,670 ఎకరాలు, తాడేపల్లిగూడం వద్ద 1,123 ఎకరాలు, శ్రీకాకుళం జిల్లా పలాస వద్ద 1,383 ఎకరాలు, ఒంగోలులో 657 ఎకరాలు, తుని-అన్నవరం 787 ఎకరాల భూమిని ప్రభుత్వం గుర్తించింది. నిధులను కేటాయించిన నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా ఫీజిబిలిటీ అధ్యయనం పూర్తి చేయాలని ఏపీ ఎయిర్ పోర్టు డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీని ఆదేశించింది.

## జీరో అవర్‌పై అసెంబ్లీలో వాదోపవాదాలు

మొదటిపేజీ తరువాయి
కాగా, కూన రవికుమార్ ఆఖరి వరుసలో కూర్చోవడం వల్లే ముందు జరిగేది తెలియడం లేదని స్పీకర్ పేర్కొన్నారు.మరో వైపు, కూటమి ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించారు. టిడ్కో ఇళ్లపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గతంలో 7 లక్షల ఇళ్లు కేటాయించిందని తెలిపారు. 5 లక్షల ఇళ్లకు పాలనామోదం లేకుండా ఇచ్చారని చెప్పారు. జగన్ దుర్మార్గంగా 2.3 లక్షల టిడ్కో ఇళ్లను వద్దని రద్దు చేశారని అన్నారు. 'వైసీపీ ప్రభుత్వం రాగానే కాంట్రాక్టర్లకు బిల్లులు నిలిపేశారు. కాంట్రా క్టర్‌గా తనకు రావాల్సిన బకాయే రూ.87 కోట్లుగా ఉంది. నాలాంటి వ్యక్తులు పదిసార్లు ఆత్మహత్య చేసుకోవాలి. నాకు గుండె ధైర్యం ఎక్కువ కాబట్టి ఆ పని చేయలేదు.

కాంట్రాక్టర్లను జగన్ చాలా రకాలుగా ఇబ్బంది పెట్టారు. బిల్లులు చెల్లించకపోయినా గుత్తేదారులు పనిచేశారు.' అని పేర్కొన్నారు. అటు, టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సైతం అప్పటి వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. వైసీపీ హయాంలో నిర్మాణాలను గాలికొదిలేసి పేదలను ఇబ్బంది పెట్టారని విమర్శించారు. పేదవాళ్లు కట్టిన డిపాజిట్లు తిరిగి ఇవ్వలేదని.. ఇళ్ల నిర్మాణాలు లేవని.. డిపాజిట్లు తిరిగి రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సోషల్ మీడియాలో ట్రోలర్స్‌పైనా టీడీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రస్తావించారు. రాజమహేంద్రవరం మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని సోషల్ మీడియాలో ట్రోల్ చేసి వేధించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. ఈ మేరకు జీరో అవర్‌లో స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో భవానీ అప్పట్లో మాట్లాడిన మాటల్నే ట్రోల్ చేశారని.. గత స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినా స్పందించలేదన్నారు. ఇదే సమయంలో గత ఐదేళ్లలో దిశ చట్టం పేరిట జరిగిన దుర్వినియోగంపైనా విచారణ జరిపించాలని కోరారు.మరోవైపు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సైతం సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వారికి కఠిన శిక్ష పడేలా చట్టాలని సవరించాలని కోరారు. అధికారంలో ఉండి కూడా సోషల్ మీడియా పోస్టుల వల్ల ఇబ్బంది పడుతున్నామని అన్నారు. అన్ని పార్టీల నేతలనూ సోషల్ మీడియా సైకోలు ఇబ్బంది పెడుతున్నారని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు.

# పాత్రికేయుల వెతలు తీరాలి

















**వీర్ల శ్రీరామ్ యాదవ్, గణపతిరావు పాలమర శెట్టి**
**ఆంధ్రప్రదేశ్ పత్రిక సంపాదకుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ
దశాబ్దాల కాలంగా నానా అగచాట్లు పడు తున్న పాత్రికేయుల జీవితాల్లో మార్పులు రావడం లేదని, వారి వెతలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు సీనియర్ జర్నలిస్టులు వీర్ల శ్రీరామ్ యాదవ్, గణపతిరావు పొలమ ర శెట్టి అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా విజయవాడ లోని ఆంధ్రప్రదేశ్ సంపాదకుల సంఘం కార్యాలయంలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో శ్రీరామ్ యాదవ్, గణపతిరావు ను పాత్రికేయులు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికా రంగం ముఖ్యంగా చిన్న పత్రికల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను సోదాహరణంగా వివరించారు. ఈ దుస్థితిని నిలువరించాలంటే ప్రభుత్వాలు సత్వరం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి పత్రికా సంపాదకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూర్మా ప్రసాదవాబు, ప్రధాన కార్యదర్శి ఏ రామమోహన్ రెడ్డి, ఏపి ఎంపీ ఏ నాయకులు నాగోతి శ్రీనివాసరావు, మన్మధ రావు, రాజా, పెద్దిబియిన శ్రీనివాసరావు,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





ప్రజాభూమి



## రోడ్డు ప్రమాద బాధితుడికి రూ. 10, 000 సాయం

### - యాజమాన్యంతో మాట్లాడి ఆసుపత్రి బిల్లులో40,000 తగ్గింపు

### - మాజీ ఎమ్మెల్యేవాసుపల్లి" దాతృత్వం పై బాధితుల హర్షం

ప్రజా భూమి గాజువాక



రోడ్డు ప్రమాదంలో కాలు సాగర్ దుర్గా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లండ నూకరాజుకు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 10000 ఆర్థిక సాయం అందజేశారు. జీవీఎంసీ 38వ వార్డు బుక్కా వీధికి చెందిన లండ ఎర్రమ్మ కుమారుడు లండ నూకరాజును ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. వాసుపల్లి గణేష్ కుమార్ తన సొంత నిధులతో మెడికల్ ఖర్చులకు రూ. 10000 నగదును ఇచ్చారు. ఆసుపత్రి యాజమాన్యం తో మాట్లాడి పేషంట్ బిల్లులో రూ. 40 వేలు తగ్గించే విధంగా ఏర్పాటు చేసారు పేదల కష్టాలే తన కష్టాలుగా భావించే మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తన సేవలు కొనసాగించడం పట్ల బాధితులు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ దక్షిణ ప్రజలతో తనది విడదీయరాని బంధమని, చిన్నప్పటినుండి పెరిగిన ఈ ప్రాంతం ప్రజలతో తన జీవిత తెలియకుండానే ముడిపడే పోయిందన్నారు. ఈ ప్రాంత ప్రజల కష్టాల్లో తాను కూడా అండగా ఉండే విధంగా సాయం అందిస్తున్నట్లు వాసుపల్లి గణేష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ విభాగం అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, గనగళ్ల రామరాజు, వాసు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం కో- ఆర్డినేటర్ గా కేవి సూర్యనారాయణ నియామకం



ప్రజా భూమి గాజువాక

విశాఖ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజకవర్గాలకి సమన్వయ కమిటీ ఇంచార్జ్ లను నియమించింది. పార్టీ బలోపేతం నేపథ్యంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి నియోజకవర్గాలకి కో-ఆర్డినేటర్ల నియమించారు, భవిష్యత్ కార్యాచరణ, అలాగే ప్రజలకి అందుబాటులో ఉండే విధంగా నియోజకవర్గం సమన్వయకర్తలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈనేపథ్యంలో భాగంగా విశాఖ జిల్లా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్తగా కేవి సూర్యనారాయణకి నియామక పత్రం అందజేశారు.

## ఏపీలో 'సివిల్స్'కు ఉచిత శిక్షణ..

## ఉచిత శిక్షణ కోసం ఈ నెల 24 వరకు దరఖాస్తులు

ప్రజా భూమి గాజువాక

ఏపీలో యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీస్ ప్రైమరీ,మెయిన్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ సంక్షేమశాఖ వెల్లడించింది అర్హత గల బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఈ నెల 24లోపు బీసీ సంక్షేమ సాధికార కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని తెలిపింది. ఈనెల 27న నిర్వహించే స్క్రీనింగ్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఉచిత హాస్టల్, భోజన వసతి కూడా ఉంటుంది. బీసీ 66%, ఎస్సీ 20%, ఎస్టీ 14% చొప్పున ఎంపిక చేస్తారు.

## స్మశాన వాటికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్న గంకల కవిత అప్పారావు

ప్రజా భూమి గాజువాక



48వ వార్డులో స్మశాన వాటిక అభివృద్ధి పనులపై గంకల కవిత అప్పారావు విస్తృత పర్యటనస్మశాన వాటిక వెయిటింగ్ రూమ్,రోడ్ల నిర్మాణ పనులలో పాల్గొన్న గంకల గుడ్ మార్నింగ్ గంకలతో స్మశాన వాటిక వెయిటింగ్ హల్ నిర్మాణంకు కృషిగ్రేటర్ విశాఖ 48వ వార్డులో గల శ్రీనివాస్ నగర్,జై భారత్ నగర్ ప్రాంతాలలో 48వ వార్డ్ కార్పొరేటర్,భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు గ్రామస్తులతో కలిసి శుక్రవారం నాడు విస్తృత పర్యటన చేస్తూ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను నేరుగా సమీక్షించారు. ఈ సందర్భంగా వార్డులో గల జై భారత్ నగర్ ప్రాంతాలలో స్మశాన వాటికలో గల వెయిటింగ్ హల్,రోడ్లు,గట్లు,నిర్మాణ అభివృద్ధి పనులను గ్రామస్తులతో కలిసి గంకల ప్రత్యేకంగా పర్యవేక్షణ చేసారు. ఈ సందర్భంగా గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన పిర్యాదు మేరకు వార్డులో పర్యటన చేసి గ్రామస్తులతో కలిసి పర్యటన చేసి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ 48వ వార్డులో గల జై భారత్ నగర్ ప్రాంతంలో స్మశాన వాటికలో వెయిటింగ్ హల్,రోడ్లు,గట్లు లేక దహన సంస్కారాలు నిమ్మితం వచ్చిన ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని వచ్చిన పిర్యాదు మేరకు వార్డు అభివృద్ధిలో భాగంగా నిధులు సమాకూర్చి స్మశాన వాటిక స్లాబ్ నిర్మాణం చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా ఆ పనులు పరిశీలించడం జరిగిందని,రోజంతా పర్యటన చేస్తూ సమస్యలు పరిష్కారం చూపారు. త్వరితగతిన అభివృద్ధి పనులు చేయాలనీ,నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా నిర్మాణం చేపట్టాలని, పాదాచారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణాలు చేయాలనీ గుత్తేదారుని కోరడమైనదని అన్నారు. గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలపడం జరిగిందని మరియు కొన్ని నేరుగా సమీక్షించి సమస్య నెరవేర్చడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సహకారం అందించిన అధికారులకు గంకల వార్డు ప్రజలు తరుపున ధన్యవాదములు తెలిపారు. వార్డ్ ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని అన్నారు. వార్డ్ ప్రజలు పిర్యాదు పట్ల,అభివృద్ధి కార్యక్రమాల పట్ల గంకల కవిత అప్పారావు చర్యలు చేపట్టి, నూతన రోడ్లు,కాలువలు నిర్మాణలు చేపట్టి,నిరంతరం శ్రమిస్తున్న వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు కృషి పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## మూర్ఛవ్యాధికి ప్రత్యేక ఓపి సేవలు.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ :

మూర్ఛవ్యాధికి కాకినాడ జిజిహెచ్ లో ప్రత్యేక ఓపి సేవలు ప్రారంభించడం జరిగిందని సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి వెల్లడించారు. శనివారం ప్రత్యేక ఓపి ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇకపై ప్రతి శనివారం 3వ నెంబరు ఓపి నందు పరీక్ష చేయించుకుని ఉచితంగా మందులు పొందవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా.విఠల్,వైస్ ప్రిన్సిపాల్ డా.ఎసెస్.శశి,మాజీ వీసీ డా.బాబ్జి,తదితరులు పాల్గొన్నారు.



## యువతకు ఉద్యోగం కల్పించే దిశగా ప్రభుత్వం ముందడుగు

**అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ**

**ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి**

**మొదలు పెట్టిన ప్రయాణాన్ని విజయం సాధించే దిశగా కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము





డీఎస్సీ కోసం, నిరుద్యోగ యువత కోసం ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల హామీ అమలులో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెగా డీఎస్సీ పైన తొలి సంతకం పెట్టడం జరిగిందని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అన్నారు.

కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శనివారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెగా డి.యస్.సి. (యస్.జి.టి, స్కూల్ అసిస్టెంట్) పరీక్షల కొరకు ఉచిత శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికాలక్ష్మీనారాయణ మాట్లాడుతూ, యువతకు ఉద్యోగం కల్పించే దిశగా ప్రభుత్వం వెళుతున్నదని, అందులో భాగంగానే మెగా డీఎస్సీ నిర్వహించడం జరుగుతున్నదన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో గ్రామ గ్రామాల్లో యువతీ యువకులను కలిసి యువకులకు ఉద్యోగం లేనందువలన పక్క రాష్ట్రాలకు వలస వెళ్లే సెక్యూరిటీ గార్డ్, వాచ్ మెన్ పనులను డిగ్రీ పీజీ చేసిన వారు చేసే పరిస్థితిలో ఉన్నారని, 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత నెల రోజులుగా ఎన్నో పెద్దపెద్ద కంపెనీలను తీసుకువచ్చి పెట్టుబడులు పెట్టించి తద్వారా యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా మొదలు పెట్టారన్నారు. శనివారం స్టడీ సర్కిల్ నందు ఎంపికైన మీకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. మీరు మీ జీవితంలో తొలిమెట్టు సాధించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఉచిత శిక్షణ కార్యక్రమంలో మంచి శిక్షణ పొంది మీరు డీఎస్సీలో ఉద్యోగం సాధించాలని, మీ కలను సాకారం చేసుకునే దిశగా అవకాశం లభించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని టీచర్లుగా రావాలని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. గతంలో బతకలేని వారు బడిపంతులు అనేవారు కానీ, ఈరోజు బడిపంతులుగానే బతకాలనే ఆలోచన వచ్చిందన్నారు. ఈ సమాజానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే అవకాశము ఒక ఉపాధ్యాయుడికి ఉంటుందన్నారు. అలాగే ప్రభుత్వం నుండి నిర్వహిస్తున్న శిక్షణా కాలంలో మీకు రూ.1500 ఇవ్వడంతో పాటు పుస్తకాలకు రూ.1000 ఇవ్వడం జరుగుతుందని, అలాగే కలెక్టర్ చొరవతో ఈ జిల్లాకు ప్రత్యేకంగా మరియు సత్యసాయి జిల్లాకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని, ఈ విధంగా ఈ జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు ఎక్కువ ఉద్యోగం అవకాశం కల్పించే దిశగా పని చేస్తున్నారన్నారు. ఇక్కడ శిక్షణ పొందే 220 మంది కూడా ఉద్యోగులుగా చూడాలని కోరుకుంటున్నానన్నారు. అదేవిధంగా మీకు తెలిసిన వారు పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ డ్రాప్ అవుట్ అయినవారు ఉంటే డిసెంబర్ 22వ తేదీన అంబిక ఫౌండేషన్ తరపున టెక్నికల్ కు సంబంధించిన ట్రైనింగ్ ను నిర్వహించడం జరుగుతుందని, అమర్ రాజా బ్యాటరీస్ చిత్తూరు, తిరుపతిలో వారికి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, వారికి 13,500 జీతం, భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తారని, శిక్షణ కాలం పూర్తి అయిన తర్వాత 22,000 జీతం వస్తుందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎంపీ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ బి.సి. స్టడీ సర్కిల్, అనంతపురము తరపున మెగా డి.యస్.సి., యస్.జి.టి., స్కూల్ అసిస్టెంట్ ఉచిత శిక్షణ కార్యక్రమం బీసీ స్టడీ సర్కిల్ లో 16-11-2024న ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ శిక్షణా కాలము రెండు నెలలు పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణకు మొత్తం 200 మందికి అనుమతి ఇవ్వడం జరిగిందని, వీరితో పాటు ఈ డబ్ల్యూఎస్ కోటా కలిగిన వారికి కూడా అదనంగా 20 మందికి శిక్షణకు అనుమతి ఇవ్వడం జరిగిందని మొత్తం 220 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బీ.సీలకు 66 శాతం, యస్.సీలకు 20 శాతం, యస్.టిలకు 14 శాతం, ఈ డబ్ల్యు ఎస్ కు 10 శాతం కేటాయించబడినదన్నారు. ఈ శిక్షణా కాలంలో 75 శాతం హాజరు ఉన్నవారికీ మాత్రమే విద్యార్థికి ఉపకార వేతనం నెలకు రూ.1500 చొప్పున చెల్లించబడుతుందన్నారు. అలాగే బుక్ గ్రాంట్ రూ.1000 ఇవ్వబడుతుందని, ప్రతిరోజు 5 సెషన్లు శిక్షణ తరగతులు నిర్వహించబడుతాయన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులచే శిక్షణ తరగతులు నిర్వహించబడుతాయని, 90 నిమిషాలకు రూ.600 చొప్పున ఉపాధ్యాయులకు అందజేయబడుతుందన్నారు. డి.యస్.సి. యస్.జి.టి., స్కూల్ అసిస్టెంట్ శిక్షణకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ లైబ్రరీ నందు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లా నుండి 269 విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, టెట్ మెరిట్ ఆధారంగా కులాల వారీగా ఎంపిక చేయడం జరిగిందని, సెకండరీ గ్రేడ్ కు 150 మందిని స్కూల్ అసిస్టెంట్ కు 50 మందిని నిబంధనల ప్రకారం ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా ఒక మంచి పయనం మొదలు పెట్టారని, దీనిలో విజయం సాధించే దిశగా కృషి చేయాలన్నారు. అనంతపురంలో ఒక ట్రైనింగ్ సెంటర్ ఉండడం ఒక విశేషం అయితే గౌరవనీయులు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఉమ్మడి జిల్లాలో ఉండడం ఇంకొక విశేషమన్నారు. జిల్లాలో బీసీ జనాభా ఎక్కువ ఉండటం వలన ఈ స్టడీ సెంటర్లో ఎక్కువ సీట్ల కొరకు నివేదికలను పంపిన వెంటనే వారు ఆమోదించారు, పెనుగొండ, సత్యసాయి జిల్లా అదనపు బ్యాచ్, సెంటర్లను ఏర్పాటు చేయడానికి మంత్రి చొరవ తీసుకున్నారని చెప్పారు. అందువల్ల మంత్రికి ప్రత్యేకమైన ధన్యవాదాలు జిల్లా యంత్రాంగం తరపున తెలియజేశారు. జిల్లాలోని యువకులు మెగా డీఎస్సీ కోసం ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారని, గ్రామస్థాయిలో పర్యటించినప్పుడు యువకులను మీరు ఏం అవ్వాలి, ఏం చేస్తున్నారని అడిగితే డిగ్రీ చేసామని, డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నామని అంటుంటారని, కావున డిఎస్సి పోస్టులు కీలకంగా మారిందన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం చాలా సంతోషం కరమైన విషయమని, అలాగే వివిధ కేటగిరీల వారీగా సీట్లను కేటాయించడం జరిగిందన్నారు. శిక్షణా తరగతులలో పాల్గొనే యువతకు ఐదు సెషన్ లు శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, మీరంతా కూడా ఒక తపస్సు లాగా ఏ రోజు ఏ క్లాసును మిస్ కాకుండా చదవాలని, అలా కాకుండా చివరి వారంలో చదివితే సరిపోతుందిలే అని అలసత్యం ప్రదర్శించకుండా చదవాలని తెలియజేశారు. ఈ పోస్టులకు వేలల్లో కాదు లక్షల్లో పోటీ ఉందని, అందులో మీకు ఉద్యోగం సాధించాలంటే కష్టపడి చదవాలన్నారు. అనంతపురంలోని స్టడీ సర్కుల్లో నేను శిక్షణ కలెక్టరుగా ఉన్నప్పుడు చాలా సమయాన్ని కేటాయించడం జరుగుతుండేదని, అప్పుడు స్టడీ సర్కిల్ లోని పిల్లలను సిబ్బందితో మాట్లాడి కంప్యూటర్స్ కుర్చీలు టేబుళ్లు వేయించడం జరిగిందని గుర్తు చేశారు. బోధన సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని, శిక్షణ పొందుతున్న వారికి రోజుకి కనీసం ముగ్గురిని బాగా చదవలేని వారికి, రానివారికి కౌన్సిలింగ్ చేసే విధంగా చూడాలని కోర్స్ కోఆర్డినేటర్ ను ఆదేశించారు. మనం శిక్షణ ఇస్తున్న 220 మందిని చక్కని భవిష్యత్తును తీర్చిదిద్ది వారికి ఉద్యోగం అవకాశం వచ్చేలా చూడాలన్నారు. ఉద్యోగం రానివారు కూడా అధైర్య పడకూడదని, అలాంటి వారికి కూడా గౌరవ అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చొరవ తీసుకొని అమర్ రాజా బ్యాటరీస్ కంపెనీ నందు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. అంతే కాకుండా ఇక్కడ శిక్షణ కారణంగా వివిధ ఉద్యోగ పోటీ పరీక్షల నందు మీరు పాల్గొనటానికి దోహదపడుతుందని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అలాగే శిక్షణ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులతోపాటు శిక్షణ ప్రాంతానికి తాను కూడా రావడం జరుగుతుందని, ప్రతిరోజు విద్యార్థులు హాజరు కావాలని కాని పక్షంలో వారి స్థానంలో వేరే వారిని ఎంపిక చేసి మరొకరికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే అనంతపురం జిల్లా నందు అనంత ఆణిముత్యాలు కార్యక్రమము నిర్వహిస్తున్నామని, ఎవరికైనా చదువుకునేందుకు ఆర్థికంగా సహాయం కావాలంటే కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేని వారు సంబంధించిన వారి నివేదికలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపాలని కోర్స్ కోఆర్డినేటర్ ను కోరారు. దీనిలో ముఖ్యంగా మహిళలకు ప్రత్యేక ప్రయార్టీ ప్రకారం కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా అధికారులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీపై ఒక శాతం అదనంగా సర్ చార్జీయా -సంపద సృష్టించడమంటే ఇదేనా?

**-ఇప్పటికే మండుతున్న నిత్యావసర వస్తువుల ధరలు**

**-సామాన్య ప్రజలు ఎలా బతకాలి చంద్రబాబు గారూ ..**

**-ఇసుక అమ్ముకుంటున్నారని అధికార పార్టీ వాళ్లే చెబుతున్నారుగా ..**

**-రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మాజీ ఎంపీ మరియు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి భరత్ రామ్ విమర్శలు**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం,

రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ఇది చాలదన్నట్లు కొత్తగా జీఎస్టీపై ఒక శాతం అదనంగా సర్ చార్జీ పెంచడానికి రంగం సిద్ధం చేయడం దారుణమని మాజీ ఎంపీ మరియు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ధ్వజమెత్తారు. ఢిల్లీవెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ని కలుసుకుని ఒక శాతం అదనంగా జీఎస్టీ పెంచుకోడానికి అనుమతి ఇమ్మని కోరడం దారుణమన్నారు. సంపద సృష్టించడమంటే ఇదేనా అని ఆయన నిలదీశారు. శనివారం మధ్యాహ్నం రాజమండ్రి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇష్టం వచ్చినట్లు హామీలు గుప్పించి, సంపద సృష్టించి వీటిని అమలు చేస్తామని చెప్పారని గుర్తుచేసారు. ఇలా టాక్స్ లు పెంచుకుంటూ పోవడమే సంపద సృష్టించడం అవుతుందా అని ఆయన వాపోయారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులైన ఉప్పు, పప్పు, ఉల్లిపాయలు వంటి ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజల నడ్డి విరిచేలా చేసారని ఆయన అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలోనే ఇలా ఒకశాతం జీఎస్టీ పెంచాలని చూడడం ఎంతవరకు న్యాయమని భరత్ రామ్ ప్రశ్నించారు. నేరుగా కేంద్ర ఆర్థిక మంత్రిని దీని గురించి వెసులుబాటు కల్పించాలంటూ నిస్సిగ్గుగా అడగడం శోచనీయమన్నారు. పూర్వం కొందరు రాజుల కాలంలో ప్రజలపై పన్నులు వేసి, ఖజానాలు నింపుకునేవారని విన్నామని, ఇప్పుడు చంద్రబాబు తీరు చూస్తుంటే, అదే పద్ధతి కన్పిస్తోందని ఆయన ఎద్దేవా చేసారు.

విజయవాడ వరదలు వచ్చాయని, రాష్ట్ర ప్రజలంతా ఒక శాతం టాక్స్ కట్టాలని చెప్పడం చంద్రబాబు స్టైల్ సెల్ఫ్ ఫైనాన్స్ సిస్టమా, ఇదేనా అమరావతి మోడల్ అని భరత్ ప్రశ్నించారు. నిజానికి వరదల పేరుచెప్పి కొన్ని వందల కోట్లు కలెక్ట్ చేసారని, ఆ డబ్బు ఎలా పక్కదారి పట్టించారో అందరికీ తెలుసునన్నారు. ఇప్పుడు మరోసారి టాక్స్ పేరుతొ ప్రజలను మోసగిస్తున్నారని ఆయన అన్నారు. ఇక వైఎస్సార్సీపీ అధికారంలో ఉండగా తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండగా, విద్యుత్ స్మార్ట్ మీటర్లు - ఉరితాళ్ళు వేయవద్దు అని చంద్రబాబు అన్నారని, ఇప్పుడు తెలుగుదేశం అధికారంలోకి వచ్చేసాక స్మార్ట్ మీటర్లు వచ్చేశాయ్ అని అంటున్నారని, ఆయన ప్రస్తావించారు. చంద్రబాబు అధికారంలో ఉంటే ఒకలా.. ప్రతిపక్షంలో ఉంటే మరోలా ప్రవర్తిస్తారా అని ఆయన ప్రశ్నించారు. ఇదేం రెండు నాల్కల ధోరణి అని ఆయన ప్రశ్నించారు.

ఐదు నెలల్లో రూ.57వేల కోట అప్పులు చంద్రబాబు చేశారని, ఐదు నెలల తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్లో టీడీపీ చెప్పిన అబద్ధాలు స్పష్టమయ్యాయని, ఎందుకంటే, గతంలో వైఎస్జగన్ రూ.14 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారని ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా సుమారుగా రూ. 6 లక్షల 75వేల కోట్ల అప్పులు మాత్రమే ఉన్నాయని తేల్చారని భరత్ రామ్ పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ల పేరు చెప్పి రూ.11వేల కోట్లు ప్రజలపై రుద్దేందుకు చంద్రబాబు ప్రణాళిక రూపొందిస్తున్నారని, నవంబర్ 15 నుంచి యూనిట్ రూపాయి 58 పైసలు పెంచేందుకు బాదుడు సిద్ధం చేశారని ఆయన ఆరోపించారు. బియ్యం రేట్లు దగ్గర నుంచి ఏది చూసినా గత ప్రభుత్వానికి, ఇప్పటికీ తేడా స్పష్టంగా ఉందని భరత్ విమర్శించారు.

ఉచిత ఇసుక అన్నారేగాని అలా జరగడం లేదని, టీడీపీ ఎమ్మెల్యేలు యథేచ్ఛగా ఇసుక అమ్ముకుంటున్నారని భరత్ ఆరోపించారు. మీ పార్టీ వాళ్ళే చెబుతన్నారని, అసెంబ్లీలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కూడా చెప్పారని భరత్ పేర్కొన్నారు. ఫేక్ ఐడి లు క్రియేట్ చేయడం, ఆ ఐడి ల ద్వారా గోబెల్స్ ప్రచారం చేస్తూ, మనుషుల వ్యక్తిత్వాన్ని, మనుషుల క్యారెక్టర్ను అసాసినేట్ చేయడం దారుణమని ఆయన అన్నారు. తల్లిని కించపరిచే విధంగా ఎవరైనా ఎందుకు పోస్టులు పెడతారా అని ఆయన ప్రశ్నించారు. విజయమ్మను విజయమ్మ అని, షర్మిలను షర్మిలమ్మ అని పిలిచే అలవాటు జగనన్నకు ఉందని, ఆ విజ్ఞతను ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ప్రజలను మోసగించి , ఓట్లు వేయించుకుని ఇష్టం వచ్చినట్లు వ్యవహారించడం దారుణమని ఆయన అన్నారు.

ప్రజాభూమి


# ఏజెన్సీ లో పర్మినెంట్ గా పిఓ లను నియమించాలి

**గిరిజన యువతులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి**

**త్రాగునీరు విద్యుత్ ఏర్పాటు చేయాలి :శాసనసభలో గళమెత్తినబాలరాజు**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



పోలవరం నియోజకవర్గంలో ఉన్న పలు ప్రధాన సమస్యల గురించి శాసనసభలో దళమెత్తిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు .ఐటీడీఏ కి మొన్న బడ్జెట్ లో నిధులు కేటాయించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఐటీడీఏ కి నూతన ప్రాజెక్ట్ ఆఫీసర్స్ ని నియమించాలని తెలిపారు, ఐటీడీఏ ద్వారా గిరిజన యువతకు ఉపాధి కల్పించాలని, ట్రైకార్ లోన్స్ గిరిజనలకు అందించాలని సభలో కోరారు.గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చెందేలా ప్రణాళికను తీసుకురావాలని తెలియజేసారు.రోడ్లు, ఇల్లు, కరెంట్ సమస్యలు ఉన్న గిరిజన గ్రామాలను అభివృద్ధికి తీసుకురావాలని కూటమి ప్రభుత్వాని ఆయన కోరారు. గిరిజన ప్రాంతాలు ఎప్పుడూ కూడా విసిరివేయబడుతున్నాయని అభివృద్ధికి నోచుకోవడం లేదని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సమస్యలను తీర్చాలని ఆయన సభలో కోరారు.

# "రాజ్యాంగం-డా బి ఆర్ అంబేద్కర్ పై" క్విజ్ పోటీ పరీక్ష మండల స్థాయిలో నిర్వహణ

ప్రజా భూమి, కామవరపుకోట

నవంబర్ 26 న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రావికం పాడు హైస్కూల్ నందు కామవరపుకోట మండల స్థాయిలో నవంబర్ 23 వ తేదిన ఉదయం 10 గంటలకు క్విజ్ పోటీ కార్యక్రమం ను నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు చెప్పారు. విద్యార్థులకు నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రములు ఇవ్వబడును.మండలంలో 6 వ తరగతి నుండి 10 ప్లస్ 2 చదివే విద్యార్థులందరూ పాల్గొనవచ్చును.పరీక్ష వ్రాసే వారు బిరుదుగడ్డ నాగేశ్వరరావు తెలుగు ఉపాధ్యాయులు 9490661634 ను సంప్రదించి పేర్లు నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. బహుమతులు నవంబర్ 26 న పాఠశాలలో జరిగే రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నందు ఇవ్వబడునని ఆయన చెప్పారు.

# ఏలూరు జిల్లా వేలేరుపాడు పోలీస్ స్టేషన్ కి వైకాపా సానుభూతి పరుడు బోరుగడ్డ అనిల్



ప్రజాభూమి, పేలేరుపాడు

సిఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్,నారా లోకేష్ పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన బోరుగడ్డ అనిల్ ను శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్న వేలేరుపాడు పోలీసులు. తెలుగుదేశం పార్టీలో ఒక వర్గానికి చెందిన నాయకులుఉద్ధగిరి రాణి అనే టిడిపి కార్యకర్త ఫిర్యాదు మేరకు జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం బోరుగడ్డ అనిల్ పై విచారణ చేపట్టిన పోలవరం డీఎస్పీ ఎం.వెంకటేశ్వర రావు, కుక్కునూరు సిఐ రమేష్ బాబుబోరుగడ్డ అనిల్ ని శిక్షించాలంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడిపిటి సురేష్, జనసేన మండల అధ్యక్షుడు గణేషుల ఆదినారాయణల ఆధ్వర్యంలో కూటమి నాయకులు తో స్టేషన్లోకి బోరుగడ్డ అనిల్ ని మాకు అప్పజెప్పాలంటూ నినాదాలు చేస్తూ స్టేషన్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన తెలుగు దేశంలోని ఒక వర్గం నాయకులు.కూటమి నాయకులను అడ్డుకొని సముదాయించి డి.ఎస్.పి బయటికి పంపించిన పోలీసులు అరెస్టైన బోరుగడ్డ అనిల్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, బోరుగడ్డ అనిల్ ఫోటో ను చెప్పులతో కొట్టి నిరసన తెలిపి,ఫొటోలను కాల్చి నిరసన తెలిపిన కూటమి నాయకులు.

# కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త గా పల్లాల రామ లక్ష్మి

ప్రజాభూమి, వి.ఆర్.పురం





రంపచోడవరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త గా, మాజీ జడ్పీటీసీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిన పల్లాల రామ లక్ష్మి ని నియమించి నందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠాన నాయకులకు కృతజ్ఞతలు తెలుపు కొంటున్నామని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండిమేని లీలకృష్ణ నాగేంద్ర ప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు శతకం బుల్లి బాబు సూచన మేర కు రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి పల్లాల రామ లక్ష్మి నియమించారనీ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి కి, రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ కి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సతక బుల్లి బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. పల్లాల రామ లక్ష్మి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్ర్యమంలో కుంజ రమేష్, కడుపు సత్యనారాయణ( క్రాంతి) సయ్యద్ సర్పరాజు, మడకం జానయ్య కారం దేవరాజు, తెల్లం సాయిబాబు, కుంజ శ్యామల, మడకం సుబ్బలక్ష్మి, కొజ్జా గాంధీ, కె రాజేష్ పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి -ఎంపీటీసీ భాస్కర్

ప్రజాభూమి, రాప్తాడు, కనగానపల్లె

మండల ప్రజలు , పాఠకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కనగానపల్లె ఎంపీటీసీ భాస్కర్ అన్నారు శనివారం మండల కేంద్రంలో గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాల అధికారి గోవిందా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ ఉద్యమకారులు ఎస్ ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్య ,గాడి చర్ల హరి సర్వోత్తమరావు చిత్రపటాలకు ఎంపీటీసీ భాస్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండారాలు అని ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు .



# ఏడాది కాలంలోనే అభివృద్ధిలో మార్పు చూపిస్తాం - ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

- మండవల్లి , ముదినేపల్లిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ మహేష్ కుమార్
- హాజరైన పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కమిలి విఠల్ రావు.

ప్రజా భూమి ప్రతినిధి , ముదినేపల్లి





రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్యంలోని కూటమి ప్రభుత్వం ఏడాదిలోపు అభివృద్ధిలో మార్పు చూపిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. మండవల్లి, ముదినేపల్లిలో శనివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కమ్మిలి విఠల్ రావు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు డిసెంబరులో, చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు జనవరిలో ప్రారంభించడానికి తమ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని ఎంపీ తెలిపారు. జల్ శక్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటికి తాగునీరు అందించడానికి తన వంతుగా కృషి చేస్తున్నట్లు ఎంపి పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత రాష్ట్రంలో యువనేత నారా లోకేష్, ఏలూరు పార్లమెంటు పరిధిలో తాను బాధ్యతలు తీసుకున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మంత్రు నారా లోకేష్ చొరవతో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయ డానికి ఔత్సాహికులు ముందుకు వస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు పెంచడంపై నాయకులు, కార్యకర్తలు దృష్టి సారించాలని ఎంపీ సూచించారు. అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన జాబితాలో కైకలూరు నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలవాలని శ్రేణులకు ఎంపీ విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలు, నాయకులు ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకు రావాలని ఎంపీ సూచించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి అధికారులతో కలిసి మండలాల వారీగా సమావేశాలు నిర్వహించి అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

# పెరిగిన రేట్లు అనుగుణంగా రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**- చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే రోషన్ కుమార్.**

ప్రజా భూమి ప్రతినిధి, చింతలపూడి



చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి రైతులకు అనుగుణంగా నష్టపోయారని చెల్లించాలని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని తొలి 5 ప్రాధాన్యత లలో చేర్చడం పట్ల ముఖ్యమంత్రి కి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలుప్రాజెక్ట్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయ డానికి శాసనసభలో రైతుల పక్షాన గళం విప్పారు.భూ సేకరణ విషయంలో రేచర్ల చింతలపూడి ,గండిజర్ల నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలంటూ సభ దృష్టికి తీసుకువెళ్లిన మన ప్రియతమ శాసనసభ్యులు ఆదిశగా మంత్రిలతో, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే చర్చలుచింతలపూడి నియోజవర్గ అభివృద్ధి లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చట్టసభలో తనదైన శైలిలో వాణి వినిపించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్.

# ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవం ....

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు




సమాజ అభివృద్ధిలో వారధిగా జర్నలిస్ట్ లు కీలక పాత్ర పోషిస్తున్నారని ఐజేయూ కార్యవర్గ సభ్యులు జి.వి.ఎస్ ఎన్ రాజు, ఎపీయూడబ్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షులు కాగిత మాణిక్యరావు పేర్కొన్నారు. జాతీయ పత్రికా దినోత్సవ సందర్భంగా ఏపీయూ డబ్ల్యూజే ఏలూరు జిల్లా కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా, సామ్నా ల ఆధ్వర్యంలో అ శనివారం స్థానిక రెవెన్యూ భవన్ లో సీనియర్ జర్నలిస్టులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఐజేయూ, రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సంక్షేమానికి ఎపీయూడబ్యుజె సుదీర్ఘ పోరాటల చేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో వివక్షతతో కనీసం అక్రిడేషన్ కార్డులు కూడా మంజూరు కాక అనేక ఇబ్బందులు ఎదుర్కోన్న విషయాలను గుర్తు చేసారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా" 1966 నవబర్ 16 వ తేదీన ఏర్పాటయిందన్నారు. ఆ రోజును "జాతీయ పత్రికా దినోత్సవం" గా దేశవ్యాప్తంగా జర్నలిస్ట్ లందరు వ్యవహరిస్తున్నారన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు గుండిమెడ రామచంద్ర శర్మ, బి.కె.ఎస్.ఆర్ అయ్యంగార్ , కొమ్మిన రత్న కుమారి, బచ్చు ప్రసాదరావు (బి.పి.ఆర్), బత్తుల కృష్ణ కుమార్, ను దుశ్శాలువలు కప్పి పూలదండలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చు కృష్ణ కిశోర్ , ఉపాధ్యక్షులు మధు సూర్యప్రకాశ్, కృష్ణంరాజు, ఉర్ల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గోపీనాథ్ (విన్ రాజు), ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి శిరా వాసు, రాష్ట్ర ఫొటోగ్రాఫర్స్ కార్యదర్శి షేక్ రియాజ్, సామ్నా జిల్లా అధ్యక్షులు చోడిశెట్టి శాంతకుమార్, ఎపియుడబ్ల్యుజె కార్యవర్గ సభ్యులు సిటీకేబుల్ శ్రీధర్, కొల్లు శ్రీనివాస్, ప్రదీప్, కందుల చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మృతి కారకులను కఠినంగా శిక్షించాలి

**-ఆందోళనలో విద్యార్థి సంఘాల నాయకులు, టిడిపి నాయకులు**

ప్రజాభూమి, హిందూపురంటౌన్



విద్యార్థి మృతి కారణమైన సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలను సీజ్ చేసి, దాడికి పాల్పడిన విద్యార్థులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి, టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్ లు డిమాండ్ చేశారు. హిందూపురం పట్టణానికి చెందిన ప్రేమ్ సాయి పుట్టపర్తిలోని సంస్కృతి ఇంజనీరింగ్ కళశాలలో సి ఎస్ సి ద్వితీయ సంవత్సరం చదువుతుండగా ఈ నెల 13న అదే తరగతిలో ఉన్న కొంత మంది విద్యార్థులు ప్రేమ్ సాయిపై దాడి చేసి రక్త స్రావం అయ్యే విధంగా కొట్టారు. ఈ విషయం తెలిసిన వెంటనే విద్యార్థి తల్లిదండ్రులు అక్కడి కి వెళ్లి రక్త స్రావంలో ఉన్న ప్రేమ్ సాయిని హిందూపురం తీసుకొచ్చి వైద్య సేవలను అందించారు. అయితే శుక్రవారం సాయంత్రం ఒక్క సారిగా వైద్య సేవలు అందిస్తున్న ప్రేమ్ సాయి మృతి చెందాడు. దీంతో వెంటనే జరిగిన విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు రెండవ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న సిఐ అబ్దుల్ కరీం మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. శనివారం తమకు జరిగిన అన్యాయంపై ఆసుపత్రి ఎదుట ఆందోళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి, టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, మైనార్టీ నాయకులు ఇందాద్, ఎం. ఎస్.ఎఫ్ నాయకులు రవి కుమార్ లు వారికి మద్దతు పలికి అసుపత్రి ఆవరణలో మృతదేహం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, ఎన్నో ఆశలతో ప్రైవేటు కళాశాల యాజమాన్యం అడిగినంత ఫీజులు చెల్లించి కళాశాలలో చేర్పించారని, అయితే కళాశాలలో విద్యార్థులు గొడవ పడి తోటి విద్యార్థి చావుకు కారణమవుతున్నప్పటికి కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. రక్త స్రావంతో బాధపడుతున్న విద్యార్థి ప్రేమ్ సాయిని కనీసం అసుపత్రిలో చేర్పించి, ప్రథమ చికిత్సను సైతం చేయించలేదన్నారు. విద్యార్థిని అక్కడి నుంచి తీసుకొచ్చిన అనంతరం గొడవకు కారణమైన విద్యార్థులపై చర్యలు సైతం తీసుకోలేదన్నారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థి చావుకు కారణమైన కళాశాలను వెంటనే సీజ్ చేసి, కళాశాల అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రేమ్ సాయి పై దాడి చేసి, చావుకు కారణమైన విద్యార్థులను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. అయితే మృతుని తల్లిదండ్రులు వారిని అరెస్టు చేసే వరకు మృత దేహాన్ని ఇక్కడి నుంచి తీసుకెళ్లమని అక్కడే ఆందోళన చేపట్టారు. చివరకు టూటౌన్ సిఐ అబ్దుల్ కరీంతో పాటు నాయకులు నిందితులను అరెస్టు చేసి వరకు అండగా ఉంటామని భరోసా ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, హుస్సేన్, నందీష్, శశి, సాయిబాబ తరుణ్, అరవింద్, విఘ్నేష్, ఎంఎస్ఎఫ్ నాయకులు ఆదర్శ్, సునీల్, మూర్తితో పాటు మృతుని బంధువులు పాల్గొన్నారు.

# చిల్లంగి కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా జ్వాలా తోరణం

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి మండలం చిల్లంగిలో వేంచేసి యున్న శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసంలో అత్యంత పరమ పవిత్రమైన కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి బ్రహ్మ ముహూర్తంలో ప్రాతఃకాల సుప్రభాతసేవ, బిల్వార్చన మరియు శ్రీ స్వామి వారికి పంచామృతాలతో విశేష అభిషే కాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహిం చారు. అలాగే అష్టలక్ష్మి అమ్మవార్లకు చక్ర పంచామృత అభిషేక ములు కుంకుమార్చనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి వారికి షడ్రశోపేత మహా నైవేద్యం, సాయంకాలం దీపోత్సవము, గ్రామోత్సవము,ఆకాశ దీప పూజ, జ్వాలాతోరణము అనంతరం సద్యోజాత విధానంగా స్వామి వారికి పెరుగుతో అభిషేకం అనంతరము నీరాజన మంతపుష్పాలు విశేషంగా జరిగా యి.ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు తండోప తండాలుగా తరలివచ్చి స్వామి వారిని దర్శించికొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకి ఎటువంటి ఆసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

# యడాలి రాంబాబు ఆధ్వర్యంలో సంఘటన పర్వ్ 2024 సమావేశం



ప్రజా భూమి కిర్లంపూడి

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో మండల బీజేపీ అధ్యక్షుడు యడాలి రాంబాబు అధ్యక్షతన సంఘటన పర్వ్ 2024 సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు బూత్ కమిటీల నియామకాలు గురించి వివరించారు. సమావేశంలో కాకినాడ జిల్లా ఉపాధ్యక్షురాలు కామినేని జయశ్రీ పాల్గొన్నారు.జగ్గంపేట అసెంబ్లీ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ మాట్లాడుతూ మండలంలోని అన్ని బూత్ కమిటీల ఎన్నికలు నిర్దేశించిన సమయంలోగా నిర్వహించాలని సూచించారు.ఇంకా సమావేశంలో జగ్గంపేట అసెంబ్లీ కో కన్వీనర్ కోన వెంకట సురేష్,మండల ప్రధాన కార్యదర్శి కంటా కాశీ విశ్వనాథం,బీసీ మోర్చా అధ్యక్షుడు శరకణం రాజు, మండలం ఉపాధ్యక్షులు దొడ్డా అప్పారావు,జ్యోతుల దుర్గా ప్రసాద్,కిసాన్ మోర్చా అధ్యక్షులు మచ్చా వెంకటరమణ,మహిళా మోర్చా అధ్యక్షులు గోడే లక్ష్మి,మండల కార్యవర్గ సభ్యులు ఏనుగుపల్లి జలబాబు,మండల కార్యవర్గ సభ్యుడు దలే విష్ణు,మరో 30 మంది బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ డ్రైవింగ్, అల్లర్లపై ప్రత్యేక డ్రైవ్

ప్రజా భూమి పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గం దివిలి గ్రామంలో ఎలిమెంటరీ స్కూల్ దగ్గర నుండి ఇంజనీరింగ్ కళాశాల వరకు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆకతాయిల ఆట కట్టించేందుకు పెద్దాపురం ఎస్సై మౌనిక శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిబుల్ రైడ్, రేస్ డ్రైవింగ్, సెల్ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వ్యక్తుల నుంచి మోటారు సైకిళ్లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారికి అవగాహన కల్పిస్తూ ఇదే రీతిలో వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించినా, దుర్భాషలాడిన కఠిన చర్యలు తప్పవని, పాఠశాలలు, కళాశాలల సమయాల్లో ఎలాంటి అల్లర్లకు పాల్పాడినా సహించేది ఎస్సై మౌనిక వారిని హెచ్చరించారు.



## ఎమ్మెల్సీ ఓటుకు 1,650 దరఖాస్తులు: తహసీల్దార్ సత్యనారాయణ

ప్రజాభూమి, గొల్లప్రోలు



ఎమ్మెల్సీ ఓటుకు ఇప్పటివరకు 1,650 దరఖాస్తులు వచ్చినట్లు గొల్లప్రోలు తహసీల్దార్ సత్యన్నారాయణ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి పై శనివారం ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ గొల్లప్రోలు పట్టణ, మండల పరిధిలోని గ్రామాల నుండి ఇప్పటివరకు 1,650 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే నమోదు చేస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 3 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కాగా బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరగా గాలి వెలుతురు రావడంతో పాటు గదులు విశాలంగా ఉండటం వల్ల పోలింగ్ కేంద్రాలు బాలుర ఉన్నత పాఠశాలలోనే ఏర్పాటు చేయాలని నిర్ధారించినట్లు తహసీల్దార్ వివరించారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో 750 ఓట్లు వేసే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ బూత్ ల ఏర్పాటు,నిర్వహణపై ఆయా రాజకీయ పార్టీలు అంగీకారం తెలపడంతో బాలుర ఉన్నత పాఠశాలలోనే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, జనసేన నాయకులు బలిరెడ్డి గంగబాబు, బసా చిట్టిబాబు, అక్కిరెడ్డి శ్రీనివాస్, మామిడాల సూరిబాబు, తలారి శ్రీను, బిజెపి నాయకుడు చిట్టా మధు పాల్గొన్నారు.

## సంగమేశ్వర సంగీత సమాఖ్య

ప్రజా భూమి ప్రతినిధి
పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో వజ్రాయుధ మహాకవి, కళారత్న డా. ఆవంత్స సోమసుందర్ గారి జయంతి సందర్భంగా శ్రీ సంగమేశ్వర సంగీత సమాఖ్య ఆద్వర్యంలో శ్రీ చెలికాని భావనరావు సభా సదన్, శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం, పిఠాపురంలో శ్రీమతి గుత్తుల అరుణ, కాకినాడ వారి గాత్ర కచేరి అత్యద్భుతంగా జరిగింది. కాంబోజి రాగంలో లంబోదర మవలంబే కీర్తనతో ప్రారంభించి మధ్యమావతి రాగంలో వెంకటేశ ముఖ్యమైన అంశం గా తీసుకొని, పూర్ణ చంద్రిక రాగంలో తెలిసి రామ చింతనతో మొదలైన కీర్తనలు గానంచేసి ప్రేక్షకుల మన్ననలు పొందారు. వీరికి వయోలిన్ పై శ్రీ హెచ్. రాంచరణ్, విజయనగరం,మృదంగం పై శ్రీ ఎమ్. ఏడుకొండలు, విజయనగరం చక్కటి సహకారాన్ని అందించి కచేరి రక్తి కట్టించారు.ఈ కార్యక్రమాన్ని సోమసుందర్ గారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో జరిగింది.గట్టి శ్రీ కృష్ణ దేవరాయలు, కొండేపూడి శంకర్రావు, మేక మన్మథరావు, ఆవంత్స శాతకర్ణి, సుసర్ల రామకృష్ణ, వరదా శేషు, రామచంద్ర రావు మరియు సంగీత ప్రియులు హాజరైనారు.

## రాష్ట్ర కుప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన బర్ల అప్పారావును సన్మానించిన ఎస్ వి ఎస్ ఎన్ వర్మ

ప్రజా భూమి ప్రతినిధి
పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పి తిమ్మాపురం గ్రామం టిడిపి సీనియర్ నాయకులు అయిన బర్ల పరావు కీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన నామినేటెడ్ పదవులలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన పి.తిమ్మాపురం గ్రామం, మండల మాజీ %గ్రూజ% సభ్యులు శ్రీ.బర్ల అప్పారావు గారిని పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వర్మ అభినందించారు. అదే విధంగా బర్ల అప్పారావు మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొండేపూడి ప్రకాశి మడికి ప్రసాదు సోం సత్తిబాబు టిడిపి నాయకులు అల్లావరపు నగేష్ నల్ల శ్రీను కొరపో శ్రీను బంగారు బాబు తిరుమలరావు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పత్తి మిరప రైతులను ఆదుకోవాలి
### -టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ

ప్రజాభూమి,
గొల్లప్రోలు



పంట నష్టపోయిన పత్తి, మిరప రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎస్వీ ఎస్ఎన్ వర్మ తెలిపారు. గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో శనివారం తెగుళ్లు, నాసిరకం విత్తనాలు కారణంగా దెబ్బతిన్న పంటలను వర్మ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధి దుర్గాడ, చేబ్రోలు,తాటిపర్తి గ్రామాలలో పత్తి చేలు వైరస్ సోకి మొత్తం పాడైపోవడం జరిగిందని, పంట పగలకుండా కాయ రూపంలో ఉండిపోయి కుళ్ళిపోవడం జరిగిందన్నారు.దుర్గాడ గ్రామంలో నాసిరకం విత్తనాలు కారణంగా మిరప పంట సుమారు 300 ఎకరాలలో కలర్ మారి దెబ్బ తినడం జరిగిందన్నారు.పత్తి పంట అయితే 400 ఎకరాలకు పైగా నష్టం వాటిలినట్లు తెలిపారు. తక్షణం కలెక్టర్ అధికారులను పంపించి పంటలను సర్వే చేయించడం ద్వారా నష్టపోయిన మిరప,పత్తి రైతులను ఆదుకోవాలని అన్నారు. నమోదు చేయాలనీ కోరచున్నాను. గతంలో వైసిపి ప్రభుత్వం మెట్ట రైతులు నష్ట పోతే అప్పట్లో ప్రభుత్వాని, అధికారులను ఎన్నిసార్లు కోరినా స్పందించడం కానీ పరిహారం అందించడం కానీ చేయలేదన్నారు.ప్రస్తుతం మెట్ట రైతులు పరిస్థితి మరీ దయానియంగా ఉందని, ప్రతి పంట పరిశీలిస్తే వైరస్ సోకడంతో కాచిన పత్తి కాయలు పగలక కుళ్ళిపోతున్నాయని వివరించారు.మిరప పంట అయితే పసుపు రంగులోకి మారి కాయలు కాయడం లేదన్నారు.నాసిరకం,నకిలీ విత్తనాలు కారణంగా మిరప రైతులకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు వర్మ పేర్కొన్నారు.నకిలీ విత్తనాలు విక్రయాలు జరిపే రైతులను నట్టేట ముంచుతున్న వారిపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వర్మ డిమాండ్ చేశారు.అంతకు ముందు వర్మ స్థానిక శివాలయంలో ఉమా రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయంలో నిర్వహిస్తున్న 26వ సప్తాహ మహోత్సవాల్లో వర్మ పాల్గొని భజనలు చేసారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తూము బాబు,ఉలవకాయల దేవేంద్రుడు,మడికి ప్రసాద్, పెనుగంటి లక్ష్మీపతి,బేత సత్యనారాయణ, మల్లిపూడి వీరబాబు రైతులు పాల్గొన్నారు.

## ఆదిత్య లో ఘనంగా ముగిసిన శ్రీ సహస్ర చండీ యాగం

ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యాప్రాంగణంలో జరుగుతున్న శ్రీ సహస్ర చండీ యాగం 200 లకు పైగా ఋత్విక్కుల వేదోక్త మంత్రాల నడుమ దిగ్విజయంగా ముగిసింది. ఆదిత్య యాజమాన్యం డా నల్లమిల్లి శేషారెడ్డి, సతీమణి లక్ష్మీ రాజ్యం దంపతులు,డా సతీష్ రెడ్డి శృతి రెడ్డి దంపతులు,కృష్ణ దీపక్ రెడ్డి,సుగుణ రెడ్డి దంపతులు,చైతన్య గ్రూప్ అధినేతలు చింతా వెంకట రెడ్డి ( బాబులు రెడ్డి) దంపతులు,జిల్లా అటవీ శాఖ అధికారి రవీంద్ర దంపతులు,ఆదిత్య యాజమాన్య కుటుంబ సభ్యుల తో పాటు మిత్రులు,ఆదిత్య సిబ్బంది పాల్గొన్నారు. చివరి రోజు యాగం అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ పెద్ద ఎత్తున చేపట్టగా ఆదిత్య సిబ్బంది బంధువులు సుమారు 4000మంది పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదిత్య అధినేత డా నల్లమిల్లి శేషారెడ్డి మీడియా తో మాట్లాడుతూ



విద్యార్థి లో విశ్వాసం పెంపొందించడానికి ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకోవడానికి ఆత్మవిశ్వాసం ఎంతో అవసరం. అందుకు విద్యార్థు లకు రెండు మార్గాలలో వారిలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ను తీసుకురావడం జరుగుతుంది. అందులో ఒకటి ప్రముఖులచే వ్యక్తిత్వ వికాస తరగతులు ఇప్పించడం రెండు దైవ భక్తి ని పెంపొందించడం ఆదిత్య మొదటి నుండి ప్రతీ నెల నిష్ణాతులైన అనుభవజ్ఞులైన వ్యక్తుల ను తీసుకువచ్చి తరగతులను సదస్సులను జరిపించుట అలాగే క్యాంపస్ నందు జ్ఞాన సరస్వతి అమ్మవారి,శిరిడీ సాయి,చర్చ్,మసీదు లను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆధ్యాత్మిక భావాన్ని అందించి దైవం మీకు తోడుగా ఉంటుంది అని చెప్పడం జరుగుతుంది.మన హిందూ సంప్రదాయం ప్రకారం చండీ యాగం అనేది అతి పవిత్రమైనది.గత సంవత్సరం శ్రీ శత చండీ యాగం జరిపించడం అమ్మ కృపతో ఆదిత్య విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందడం జరిగింది. మరలా ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా సతీష్ రెడ్డి విద్యార్థుల అభివృద్ధి కోసం, సమస్త మానవాళి శ్రేయస్సు కోసం ఈ శ్రీ సహస్ర చండీ యాగం చేయడం జరిగింది అని ఈ కార్యక్రమంలో ఆదిత్య కుటుంబ సభ్యులు సిబ్బంది బంధుమిత్రులు పాల్గోవడం జరిగింది అని సాయంత్రం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం జరుగుతుందనని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు.

## శాసనసభ లో విలీన పంచాయతీ లపై ప్రస్తావన
### - ఆ పంచాయతీలకు ఎన్నికలు జరపండి:ఎమ్మెల్యే నానాజీ

ప్రజాభూమి, కాకినాడ రూరల్



కాకినాడ రూరల్ మండలం లో కొన్ని మేజర్ పంచాయతీలను కాకినాడ మున్సిపాలిటీలో విలీన ప్రతిపాదన తో దాదాపు దశాబ్దం పైబడి ఎన్నికలు జరుపకుండా ప్రత్యేక అధికారుల పాలనతో నెట్టుకోస్తున్నారు.ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే పంతం నానాజీ కి విన్నవించగా ఆయన శాసనసభలో స్పీకర్ ఎదుట విలీన(కాని)పంచాయతీలకు ఎన్నికలు జరపాలని కోరారు. రమణయ్యపేట, తూరంగి, వలసపాకల,చీడిగ, వాకలపూడి, స్వామినగర్ గ్రామ పంచాయతీలలో ఎన్నికలు జరగకుండా, మున్సిపాలిటీలో విలీనం కాకుండా ఉండి పోయాయని వెంటనే ఎన్నికలు జరిపించాలని కోరారు. అదే విధంగా రెవిన్యూ స్టాంప్ నిధులు కూడా చాలా పంచాయతీలకు బకాయి ఉందని దాన్ని కూడా ఆ పంచాయతీ లకు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎమ్మెల్యే శాసనసభలో ప్రస్థావించిన ఈ విషయం పై పలువురు మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసి లు, వార్డు సభ్యులు అభినందనలు తెలిపారు.

## ఆదిత్య ఫార్మసీ కేర్ సాంస్కృతిక మార్పిడుల సమ్మేళనం

ప్రజాభూమి గండేపల్లి




గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఫార్మసీ కాలేజ్‌లో జరిగిన కంప్యూటేషనల్ అడ్వాన్స్ మెంట్స్ ఇన్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ ఫార్మస్యూటికల్ ఎక్సలెన్స్ (కేర్ 2024) జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం అందులో పాల్గొన్న వారిని ప్రేరేపిస్తూ ఆవిష్కరణలకు మార్గనిర్దేశం చేసింది.డాక్టర్ చాగంటి శ్రీధర్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ (ఏఆర్ డి) అనలిస్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదు, ఆనాలిటికల్ ల్యాబ్‌లలో నిబంధనల అంశాలు గురించి చర్చిస్తూ,ఫార్మస్యూటికల్ పరిశోధనల్లో నాణ్యతా ప్రమాణాల ప్రాధాన్యత వివరించారు.మిస్టర్ కె శ్యామ్ సుందర్,టెక్నికల్ ట్రైనింగ్ అండ్ ఎడ్యుకేషన్ హెడ్-సౌత్ ఆసియా,యుఎస్ పిఎన్ఎఫ్ హైదరాబాద్,ఫార్మా గ్రాడ్యుయేట్లకు అందుబాటులో ఉన్న విభిన్న అవకాశాలు గురించి మాట్లాడుతూ విద్యార్థులు గ్లోబల్ రంగాల్లో తమ భవిష్యత్‌ను అన్వేషించమని ప్రేరేపించారు.ఈ కార్యక్రమానికి ఆదిత్య యూనివర్శిటీ డిప్యూటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి,హాజరై, సదస్సు విజయవంతం కోసం కృషి చేసిన నిర్వాహకులు,పాల్గొన్న వారిని ప్రశంసించారు.

## ప్రజలు వార్తల కోసం చివరిగా నమ్మేది వార్తా పత్రికలనే:
### వైసీపీ నేత మురళీకృష్ణంరాజు

ప్రజాభూమి శంఖవరం :



నేటి ఆధునిక యుగంలో సాంకేతిక విప్లవం తో వార్తలు అందించే తీరు మారినది. ఇంటర్నెట్ లో వార్తలు ఎప్పటికప్పుడు అందుతున్న, నేటికీ ప్రజలు వార్తల కోసం చివరిగా నమ్మేది వార్తా దినపత్రికలనేనని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. నవంబర్ 16 జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ముదునూరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో పత్రికలు పోషించిన పాత్ర అమోఘమని, ప్రజల కష్టాలను తెలుసుకొని పత్రికలు అండగా నిలబడాలని సూచించారు. మంచి, చెడులను ఎత్తిచూపి ఏ స్వార్థం లేకుండా నైతిక విలువలతో కూడిన జర్నలిజానికి కట్టుబడి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని సూచించారు. ప్రజలను చైతన్య పరచడంలోనూ, ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా పనిచేయడంలోనూ మీడియా మిత్రుల సేవలు మరువలేనిదని మురళీకృష్ణంరాజు అన్నారు.

## అసెంబ్లీలో యనమల దివ్య ప్రజా గళం
### ఏరియా ఆసుపత్రి సమస్యలపై ప్రస్తావన

ప్రజా భూమి తుని



తుని నియోజకవర్గంలో సమస్యల సత్వర పరిష్కారానికి అలుపెరగని కృషి చేస్తున్న ఎమ్మెల్యే యనమల దివ్య ఆదిశగా ప్రజా సమస్యలను ప్రభుత్వం ముందు ఉంచుతు న్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రజా గళం వినిపించిన జననేత్రి అధ్యక్షా ఇవిగో మా తుని సమస్యలంటూ ఏరియా ఆసుపత్రిలో సమకూర్చ వల్సిన అనుబంధ వైద్య కేంద్రాల లిస్ట్ సభా ముందు ఉంచారు.ఏరియా ఆసుపత్రిని అపర సంజీవనిగా మలిచే యత్నంలో ఎమ్మెల్యే యనమల దివ్య థైరాయిడ్ సెంటర్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నారు.నిరుపేదలకు కార్పోరేట్ తరహాలో వైద్య సేవలు ఉండాలని సంకల్పించిన ఆమె ఎం.ఆర్.ఐ..స్కానింగ్ సెంటర్ ఏర్పాటు ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు ఉంచారు.అలాగే బ్లడ్ బ్యాంక్ విస్తరణ గురించి కూడ యనమల దివ్య అసెంబ్లీలో తన వాణిని వినిపించారు

## విలేకరులను ఘనంగా సత్కరించిన జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా శనివారం జగ్గంపేట కృష్ణవేణి థియేటర్ లో విలేకరులను జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఘనంగా సత్కరించారు. జాతీయ పత్రికా దినోత్సవం రోజున విలేకరులను గుర్తించి వారికి సముచిత ప్రాధాన్యం కల్పించి ఘనంగా సత్కరించడం పై విలేకరులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ విలేకరులు ఎన్నో ఒడిదుడుకులు ఎదు ర్కొంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్నారన్నారు. కుటుంబాలను సైతం పక్కనపెట్టి కేవలం ప్రజా సమస్యలపైనే పోరాడుతూ అనునిత్యం ప్రజల్లో ఉంటున్న పత్రికా విలేకరులకు జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విలేకరులు అంటే తమకు ఎప్పుడు అపారమైన గౌరవం అని విలేకరులకు తమ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. విలేకరులు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ వృత్తి నిర్వర్తించుకోవచ్చని రమేష్ పేర్కొన్నారు.



# అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## అమరవీరుల సంస్మరణ సభ లోకర్నాకుల డిమాండ్.

ప్రజాభూమి, సామర్లకోట.

సామర్లకోటలో అమ్మనమ్మ అపార్ట్మెంట్లలో ఇతర చోట్ల అద్దెలకు నివాసముంటున్న అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమ్మనమ్మ అపార్ట్మెంట్ల వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య, పిడిఎస్ యు (విజృంభన) తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం విప్లవోద్యంలో అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ, అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు, కర్నాకుల రామలింగేశ్వరరావు అధ్యక్షతన వహించగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు నివాళులర్పించారు.అమరవీరుల త్యాగాలను వివరించాను. వారి త్యాగం మరువలేనిదన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తునప్రాయంగా అర్పించారని కొనియాడారు. సమాజంలో అవినీతి, లంచగొండితనం, వివక్షత, మతోన్మాదం, నిరుద్యోగం వంటి అనేక సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉండడానికి ఇల్లు లేక ఇంటి అద్దెలు కట్టలేక ఇబ్బంది పడుతుంటే, మరోపక్క అధిక ధరల సమస్యను ఎదుర్కొంటూ ప్రజలు జీవనం సాగిస్తున్నారు. సామర్లకోటలో దశాబ్దాల కాలంగా అమ్మనమ్మ అపార్ట్మెంట్లు ఇతర చోట్ల అద్దెలు భారం తో జీవిస్తున్నారని, రోజంతా చేసిన కూలీ డబ్బులు ఇంటి అద్దెలకే







సరిపోతుంటే, పేదలు ఏమి తిని బ్రతుకుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదలు జీవితమంతా అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారన్నారు. తక్షణమే మాజీ హోమ్ మినిస్టర్ ప్రస్తుత ఎమ్మెల్యే గారైన నిమ్మకాయల చినరాజప్ప జోక్యం చేసుకొని వారి చొరవతో ప్రభుత్వం అర్హులైన నిరుపేదలను గుర్తించి, వారికి నివాస స్థలాలు మంజూరు చేసి పక్కా ఇల్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు , పిడిఎస్ యు(విజృంభణ) రాష్ట్ర నాయకులు కడితి సతీష్, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు మడికి సత్యం, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి నారాయణ మూర్తి, పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య కన్వీనర్ బొచ్చ యేసు, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు దేశెట్టి సురేష్, అప్పారావు, జాను, ఎస్.కె అనుష్క, దుర్గ భవాని, ఏఐఎఫ్టియు నాయకులు కేశవరపువీరన్న, బాబి, బళ్ళ సోమరాజు, లోవరాజు, శివ పాల్గొన్నారు.

# పెనుమళ్ళలో టిడిపి సభ్యత్వాలు నమోదు!

ప్రజాభూమి, రామచంద్రపురం .



కాజులురు మండలం పెనుమళ్ళ గ్రామంలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వాలు నమోదు కారక్రమం చేపట్టారు. శనివారం చేపట్టిన ఈ కార్యక్రమానికి రామచంద్రపురం నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు ఆద్వర్యంలో మండలంలో అన్నీ గ్రామాలలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలని అన్నారు .క్లష్టర్లు,మండల పార్టీ అద్యక్షులు, యూనిట్, బూలత్ ఇంచార్జులు, కార్యకర్తలు పాల్లోన్నారు. ఈ కారక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి వనుం వీరబ్రహ్మం, బూత్ ఇనచార్జులు . సలాది గణపతి, మేడిశెట్టి గోవిందు, మల్లిపూడి రామారావు, గోసంశెట్టి బ్రహ్మాజీరావు, కాసుల సూర్యప్రకాశ్, మట్టుపర్తి రోహిత్, పెంకే అప్పారావు, సలాది రామచంద్రరావు, మాచవరపు సూరిబాబు, సలాది వీరభద్రరావు, యాళ్ళ శివరాం, సలాది సుబ్బలక్ష్మి, లంక ప్రసాద్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఓను మర్యాదపూర్వకంగా కలిసిన మోడరన్ అధినేత జి. వి. రావు !

ప్రజాభూమి రామచంద్రపురం.



రామచంద్రపురం నూతన ఆర్డీఓ దేవరకొండ అఖిలను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు శనివారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రావు ఆర్డీఓ కు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం రావు మాట్లాడుతూ మహిళా సాధికారతను చాటుతూ, ఉన్నత పదవి సాధించి నేటి యువతులకు ఆర్డీఓ అఖిల స్ఫూర్తిగా నిలుస్తున్నారని రావు కొనియా డారు.ఈ సందర్భంగా జి. వి.రావు,ఆర్డీఓకు తమ విద్యా సంస్థలలో అధిక సంఖ్యలో గ్రామీణ ప్రాంతాల బాలికలే విద్యాభ్యాసం చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బాలిక విద్యావ్యాప్తికి జి. వి రావు కృషి చేయడం హర్షణీయం అని పేర్కొన్నారు.

# చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్పలకు భిక్ష ఏర్పాటు!






ప్రజాభూమి,రామచంద్రపురం.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణంలో గల శ్రీఅయ్యప్ప స్వామి అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉన్న అయ్యప్ప స్వాములకు శనివారం అడ్డూరి రామకృష్ణ రాజు, సుఖ వర్మ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా అయ్యప్ప స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం శరణు ఘోషతో అయ్యప్ప పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అడ్డురి రామకృష్ణ రాజు, సుఖ వర్మ కుటుంబ సభ్యులు అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరికి అయ్యప్ప స్వాములచే చిరు సత్కారం నిర్వహించారు.

# చంద్రబాబు నాయుడు సోదరుడు మృతి

## రామ్మూర్తి నాయుడు మృతి పట్ల యనమల దిగ్భ్రాంతి

ప్రజా భూమి తుని



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణంపై మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.నాయుడు మృతి తెలుగు దేశం పార్టీకి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటుగా పేర్కొన్నారు.నారా రామ్మూర్తి నాయుడు 1994 నుంచి 1999 వరకు చంద్రగిరి శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ విశేష సేవలు అందించారని యనమల గుర్తు చేశారు. 1994 నుండి 1996 వరకు తనతో సహచర శాసనసభ్యుడిగా పనిచేశారని, ఆయన విశిష్టమైన సేవలు మరవలేనివని స్పష్టంచేశారు.నారా రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఆయన భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు రామకృష్ణుడు తెలిపారు.

# విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



ప్రజా భూమి జగ్గంపేట

16న జగ్గంపేట శాఖా గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించబడినది ఈ కార్యక్రమంలోఅక్షర విద్యాలయ పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్. జిగిరి అనురాధ దేవి. ఉపాధ్యాయులు రామ దేవి,శ్రీమతి పావని ,రాజేశ్వరి ,కుమారి మున్నీష ,కుమారి భువనేశ్వరి ,విశ్రాంత ఉపాధ్యాయులు. మౌళి వెంకట శాస్త్రి. గంథ పాలకుడు కే ఉదయ భాస్కరరావు,సత్తిబాబు పాల్గొన్నారు. గ్రంథాలయం ఉపయోగాలు. గూర్చి. తెలియజేశారు. ఈ కార్యక్రమము. జాతీయ గ్రంథాలయ వారోత్సవములు. భాగంగా జరుపబడినది.



# రామ్మూర్తి నాయుడు సేవలు సదా స్మరణీయం

## - సీఎం చంద్రబాబు సోదరుడు మృతికి మంత్రి సుభాష్ సంతాపం.

ప్రజాభూమి,రామచంద్రపురం .



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్. ఆయన మృతి తెలుగు దేశం పార్టీకి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటుగా పేర్కొన్నారు. నారా రామ్మూర్తి నాయుడు 1994 నుంచి 1999 వరకు చంద్రగిరి శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ విశేష సేవలు అందించారని మంత్రి సుభాష్ గుర్తు చేశారు. శాసనసభ్యుడిగా, మంచి మనసున్న మనిషిగా ప్రజలకు సేవ చేశారని,



ఆయన విశిష్టమైన సేవలు, నిరాడంబరత మరవ లేనివని మంత్రి సుభాష్ స్మరణకు తెచ్చుకున్నారు. నారా రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. రామ్మూర్తి నాయుడి సేవలను తెలుగు ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు

# పోర్టుఫోలియో జడ్జిని కలిసిన న్యాయవాదులు!

ప్రజాభూమి , రామచంద్రపురం.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పోర్టుఫోలియో జడ్జి జస్టిస్ నయనాల జయసూర్యని శనివారం స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కలిశారు. ద్రాక్షారామ భీమేశ్వర స్వామి వారి దర్శనార్థం వెళుతున్న హైకోర్టు న్యాయమూర్తి రామచంద్రపురంలో కొద్దిసేపు ఆగారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ, సాయి ప్రసాద్ వాడ్రేవు ల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందజేశారు. ఇటీవల రామచంద్రపురానికి అదనపు జిల్లా కోర్టు మంజూరు అయిన సంగతి విదితమే, ఈ కోర్టు ప్రారంభోత్సవ తేదీ కోసం ఆయన్ని సంప్రదించారు. త్వరలోనే ప్రారంభ తేదీని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తెలియ చేస్తుందని న్యాయమూర్తి చెప్పారు. తొలుత ఆయనకు స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్వరరావు, జడ్జిలు. నిజామ్ శారద, వి.నాగేశ్వరరావు ,నాయక్ లు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డి.ఎస్.ఎస్. శర్మ, పలివెల సత్యనారాయణ, సహాకార్యదర్శి వీరెడ్డి, జూనియర్ న్యాయవాదుల ప్రతినిధి పిల్ల పృథ్వి, న్యాయవాదులు డిపి శాస్త్రి, బుద్ధవరపు సూర్యనారాయణ, హైకోర్టు న్యాయవాది కె. అప్పారావు, స్థానిక సీనియర్ న్యాయవాదులు పి. సంపత్ రావు, వాకలపూడి జయశంకర్, బులుసు వెంకటేశ్వరరావు గాలింకి చిట్టిబాబు, దోమ్మల పాటి సత్యనారాయణ, వనితాశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు,పురుగులమందుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

## నాణ్యమైన విత్తనాలు,ఎరువులనే విక్రయించాలి-ఏవో అమృత

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి మండలంలోని కిర్లంపూడి, తిమ్మాపురం గ్రామాలలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల షాపులను కరప సహాయ వ్యవసాయ సంచాలకులు కె.బాబురావు ఆకస్మిక తనిఖీ చేశారు. కిర్లంపూడిలో ఉన్న రైతు వాణి షాపులో బిల్లు బుక్స్ కి,స్టాక్ కి వ్యత్యాసం ఉండడంతో 8,05,160 రూపాయలు విలువ గల పురుగుమందుల విక్రయాలను నిలుపుదల చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత పేర్కొన్నారు.ఈ సందర్భంగా జోకా అమృత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డీలర్ అమ్మకాలలో అన్ని జాగ్రత్తలు తీసుకుని,నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు రైతులకు విక్రయించాలని తెలియజేశారు.ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత,ఏవో పడాల వెంకటలక్ష్మి,ఏఈవో సురేష్, వివిఏ రామకృష్ణ ఉన్నారు.

# వైసీపీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యం- మురళీ కృష్ణంరాజు

## ప్రమాదంలో గాయపడ్డ డక్కుమాలి దొరబాబుకి 5000 రూపాయలు ఆర్థిక సాయం

ప్రజా భూమి ప్రత్తిపాడు



ముదునూరి మురళీ కృష్ణంరాజు వైసీపీలో చేరినప్పటి నుండి ప్రత్తిపాడు నియోజకవర్గంలో పార్టీ మరింత పుంజుకుందని వైసిపి నాయకులు,కార్యకర్తలు అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామంలో ప్రమాదవశాత్తు గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ కార్యకర్త డక్కుమాలి దొరబాబుని పలకరించి 5000 రూపాయలు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్‌సీపీ నాయకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ముదునూరి మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు తానెప్పుడూ అండగా ఉంటానని,పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శెట్టి సత్యనారాయణ,సర్పంచ్ బొండు రాంబాబు,ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు, మాజీ ఉప సర్పంచ్ పంచాది చంటిబాబు,చెక్కపల్లి నాగేశ్వరరావు,చెక్కపల్లి బుజ్జిబాబు,కొల్లి మునలయ్య, శెట్టి నాగరాజు,ఇంధన అప్పారావు,పలింక అయ్యన్న చిన్నం మునలయ్య ,ధర్మవరం ఎంపీటీసీ-3 నానిపల్లి చంటి ,జువ్వల దొరబాబు,బొల్లు నాగేశ్వరరావు,పోకనాటి వెంకటేశ్వరరావు,చేకూరి ప్రసాద్, హరి,దొరబాబు,జువ్వల మునలయ్య,యాళ్ల యేసు , ముదదా యేసు,మాగాపు శివ,నాగభూషణం,శామ్యూల్, శ్రీను, శేఖర్ మరియు పార్టీ ముఖ్య నాయకులు,శ్రేణులు పాల్గొన్నారు

# ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయా పత్రికా దినోత్సవం

ప్రజా భూమి కిర్లంపూడి



కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడిలో శనివారం సాయంత్రం ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా నిర్వహించుకున్నారు.పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ పాత్రికేయులు పెంటకోట సాయి చేతుల మీదుగా కేక్ కట్ చేసి పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ సందర్భంగా యూనియన్ ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ విలేకరులు అంతా ఐకమత్యంగా కుల మత భేదం లేకుండా,ప్రజా సమస్యలపై నిరంతరం వార్తలు రాయడమే కాకుండా,జర్నలిస్టు సమస్యలపై నిరంతరం పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు బొండా కృష్ణ,ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉడతా అప్పారావు,ఉపాధ్యక్షుడు నేదూరి లక్ష్మణరావు, కోశాధికారి శరకణం నాగేంద్ర,సహాయ కోశాధికారి చెప్పుల రాంబాబు,సభ్యులు శరకణం కృష్ణ,పెనగంటి గోవిందు,బత్తిన సత్యనారాయణ,సోరపు రె డ్డి పెద్ద,ఆదారి గంగబాబు,మూరా చంటిబాబు,నేదూరి చినబాబు,మర్రా చిట్టిబాబు, యనమల జ్యోతి బాబు తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురంలో ఇంటర్ స్నాక్ కాజు (జీడిపిక్కలు ఫ్యాక్టరీ )ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వద్ద కార్మికుల ఆందోళన.

తమకు న్యాయం చేయాలని కార్మికులు డిమాండ్.

ఫ్యాక్టరీకి అర్ధరాత్రి తాళాలేసి పరారైన యాజమాన్యం.

450 మంది జీవనోపాధి కోల్పోయి రోడ్డును పడ్డాం కార్మికులు.........కార్మికుల ఆవేదన



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం సిరిపురం లో ఇంటర్ స్నాక్ కాజు(జీడి పిక్కలు ఫ్యాక్టరీ) ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వద్ద కార్మికులు ఆందోళన. తమకు న్యాయం చేయాలని కార్మికులు డిమాండ్.రాత్రికి రాత్రే కంపెనీ గేట్ కి తాళాలు బిగించి పరారైన యాజమాన్యం.450 మంది జీవనోపాధి కోల్పోయాం అంటూ గగ్గోలు పెడుతున్న కార్మికులు.450 కుటుంబాలు రోడ్ న పడ్డామని, తమని ఆదుకోమనిప్రభుత్వానికి మొర. 450 కుటుంబాలకి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఇస్తామని చెప్పిన యాజమాన్యం.అధిక మొత్తంలో నష్టపరిహారం కావాలని కావాలనే దీక్ష చేస్తున్న కార్మికులు

# గృహ లబ్దిదారులతో సంఘాలు ఏర్పాటు చెయ్యండి

**లబ్దిదారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలి**

**ఆదివారం ఒకరోజు లబ్దిదారులు అర్జీలు పరిష్కారం కోసం అందుబాటులో ఉండాలి**

**- కలెక్టర్ పి. ప్రశాంతి**



ప్రజాభూమి ప్రతినిధి, రాజమహేంద్రవరం

పేదలందరికీ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేలా డిసెంబరు నెల చివరి నాటికి 2333 ఇళ్ల నిర్మాణ లక్ష్యం కాగా ఇప్పటి వరకూ 306 (13 శాతం) పూర్తి చెయ్యడం జరిగిందని , మిగిలిన లక్ష్యాలు సాధించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. శనివారం వెలుగుబంద హౌసింగ్ కాలనీ లో అధికారులతో కలిసి కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో పేద కుటుంబాల ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆప్షన్ 3వ కింద 3396 ఇళ్ళ నిర్మాణం చేపట్టాల్సి ఉండగా 683 పూర్తి కాగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. పునాదుల స్థాయిలో 56 , బేస్ మెంటు పూర్తి చేసినవి 125 , మిగినవి వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. వారం వారం లక్ష్యాలను నిర్ణయించుకుని వాటినీ సాధించాల్సి ఉందన్నారు. గ్రూపులుగా లబ్ధిదారులను ఎంపిక చేసి వారి సమస్యలు తెలుసుకుని అనంతరం పరిష్కార మార్గాలను చూపాలన్నారు. లబ్ధిదారుల తో కూడిన వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. లబ్ధిదారులకు నాయకత్వ లక్షణాలు కల్పించడం లబ్దిదారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సమిష్టి బాధ్యతతో సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. బిల్లుల చెల్లింపు కోసం జియో ట్యాగింగు సమస్య ఉందని, వారికి సరైన విధానంలో మార్గదర్శకం చేయాలన్నారు.లబ్ధిదారులు చిన్న జీవనోపాధి వృత్తులలో ఉండడం జరుగుతుందని, ఆదివారం ఒకరోజు లబ్దిదారులు అర్జీలు పరిష్కారం కోసం అందుబాటులో ఉండాలనీ కలక్టర్ ప్రశాంతి కోరడం జరిగింది. పట్టణ ప్రాంతాల్లో లబ్దిదారులు ఉండడం వల్ల మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బంది సహకారం అందించాలని ఇన్చార్జి హౌసింగ్ పిడి కె ఎల్ శివ జ్యోతి విజ్ఞప్తి చెయ్యగా, బిల్లులు చెల్లింపు తదితర అంశాలు గ్రామీణ ప్రాంతాలకు చెందిన దృష్ట్యా సమన్వయ బాధ్యతలు చేపట్టలన్నారు. కలెక్టర్ వెంట ఇన్చార్జి హౌసింగ్ పిడి కె ఎల్ శివ జ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ బీవీ గిరి, ఇతర జిల్లా, డివిజన్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

## పోసాని అనుచిత వ్యాఖ్యలపై పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పోలీస్ స్టేషన్ నందు పోసాని కృష్ణ మురళి స్థాయి మరచి ముఖ్య మంత్రివర్యులు నారాచంద్ర బాబునాయుడు మీద, నారాలోకేష్ మీద, టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడుమీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పోసానికృష్ణమురళి మీద కేసు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ నాయకులు కనిగిరి బాల వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలి,టీడీపీ రాష్ట్ర మైనారిటీ నాయకుడు పఠాన్ ఇబ్రహీం, జిల్లా తెలుగు యువత నాయకుడు దొడ్డా రవి, టీడీపీ నాయకుడు మేడిగా రంగస్వామి, టీడీపీ నాయకులు పి.మల్లికార్జునశర్మ, జనసేన జిల్లా నాయకుడు సాదిక్ మరియు ఇతర టీడీపీనాయకులుపాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి టి.వినోద్ కుమార్..!

ప్రజాభూమి, చంద్రగిరి:



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి టి. విజయ్ కుమార్ శనివారం కుటుంబ సమేతంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి విచ్చేశారు.వీరికి ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి , ఏఈఓ గోపీనాథ్ స్వాగతం పలికారు.అనంతరంవారు స్వామివారికి జరిగే కల్యాణోత్సవం సేవలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులుఆలయ మర్యాదలతో దర్శిని ఏర్పాటుచేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలోఆలయ టెంపుల్ సూపర్ డెంట్ రమేష్ బాబు,అర్జితం ఇన్ స్పెక్టర్ ధన శేఖర్,అర్చకులు పార్థసారథి స్వామి, మరియు టెంపుల్ జమెధర్ కుప్పు స్వామితో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఇనాయతుల్లాను డిసిసి పదవి నుండి తొలగించండి.

**కార్యకర్తలను విస్మరిస్తున్న డిసిసి అధ్యక్షులు: లేపాక్షి లో కాంగ్రెస్ నాయకుల ధ్వజం.**

ప్రజా భూమి, లేపాక్షి




శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం.హెచ్ ఇనయతుల్లాను డిసిసి పదవి నుండి తొలగించాలని లేపాక్షి కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పఠాన్ సదృద్దీన్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ ఆత్మగౌరవ పోరాట సమితి నాయకులు రవి కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ను డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన లేపాక్షి లోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో వారు మాట్లాడుతూ, 2014లో జరిగిన ఎన్నికల్లో హిందూపురం కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా ఎంహెచ్ ఇనాయతుల్లా ను అధిష్టానం ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇతర నాయకులతో కలుపుకోకపోవడంతో కాంగ్రెస్ పార్టీ హిందూపురంలో ఘోర పరాజయం పొందిందన్నారు. ఆనాడు కనుమరుగైన ఈ వ్యక్తి 2024 ఎన్నికల్లో అధిష్టానాన్ని ప్రలోభ పెట్టి అసెంబ్లీ స్థానానికి అభ్యర్థిగా రావడం జరిగిందన్నారు. అయితే ఈ ఎన్నికల్లో కూడా సక్రమ మార్గంలో ఆయన ప్రచారం చేయకపోవడంతో విజయం సాధించేందుకు అవకాశాలు ఉన్నా కాంగ్రెస్ పార్టీ కేవలం ఆ వ్యక్తి మూలంగానే ఓడిపోవడం జరిగిందన్నారు. ఎన్నికల తర్వాత ఇంతవరకు కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలను డిసిసి అధ్యక్షులు కలవకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీకి జెండా పట్టని వ్యక్తికి ఎందుకు హిందూపురం అభ్యర్థిగా అధిష్టానం ఎంపిక చేసిందో అర్థం కావడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం డిసిసి అధ్యక్షులు కుటుంబ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నట్లు వారు విమర్శించారు. పార్టీ సభ్యత్వం లేని, పార్టీలో గుర్తింపు లేని తన కుమారుడు కిఫాయతుల్లాకు హిందూపురం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఏ విధంగా ఎంపిక చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయని డిసిసి అధ్యక్షుడిని వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబా, బాబు, వసీం, జబీవుల్లా, జబీర్, రామప్ప పాల్గొన్నారు

## శ్రీ కనకదాస రాష్ట్ర స్థాయి జయంతోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**- ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.**

ప్రజాభూమి, అనంతపురము



ఈ నెల 18న (సోమవారం) నిర్వహించే శ్రీ కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శ్రీ కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవం సందర్భంగా శనివారం అనంతపురం నగరంలోని గుత్తి రోడ్ లో ఉన్న కనకదాస విగ్రహం వద్ద, అలాగే కె.టి.ఆర్. కన్వెన్షన్ హాల్లో కార్యక్రమం సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవం నిర్వహణ కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. సంబంధిత అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. గుత్తి రోడ్ లో ఉన్న కనకదాస విగ్రహం వద్ద అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, శానిటేషన్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కె.టి.ఆర్ కన్వెన్షన్ హాల్లో కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథుల కోసం ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. స్టేజి వద్ద ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలని, షామియానా వెంటనే పూర్తి చేయాలని, వెన్యూ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం, ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విద్యుత్ సరఫరా నిరంతరం చేయాలని ఆదేశించారు. ముందుగానే ఏర్పాట్ల పూర్తికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, నగరపాలక సంస్థ కమిషనర్ నాగరాజు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, ఐ.అండ్.పీఆర్. డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, డిటీడబ్ల్యూఓ రామాంజనేయులు, తహసీల్దార్ హరికుమార్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీయుడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు.

**జర్నలిస్టుల రక్షణకు ఒక ప్రత్యేక చట్టం తేవాలి. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ డిమాండ్.**

ప్రజాభూమి మార్కాపురం.



మార్కాపురం జాతీయ పత్రికా దినోత్సవ సందర్భంగా ఏపీయుడబ్లూజే ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో బాలింతలకు రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఏపీయుడబ్లూజే జిల్లా అధ్యక్షుడు ఎన్వి రమణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో నాల్గవ స్థంభంగా ఉన్న పత్రికా స్వేచ్ఛపై రోజుకు రోజుకు పెరుగుతున్న దాడులను నివారించేందుకు జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని.ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఇటీవల గత దశాబ్ద కాలంలో జర్నలిస్టుల పై అక్రమ కేసులు, మీడియాపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయని, ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చని అన్నారు. ఏ దేశంలోనైనా పత్రిక స్వేచ్ఛ బలంగా ఉంటేనే ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా అంతే పటిష్టంగా ఉంటుందని అన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర రాజధాని డెహ్రాడూన్ లో ఇటీవల జరిగిన ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) జాతీయ కార్యవర్గ సమావేశంలో కూడా జర్నలిస్టుల రక్షణకు సంబంధించి ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులకు అక్రిడేషన్లు అందలేదని, దీంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కావున ఎన్డీఏ నూతన కూటమి ప్రభుత్వమైనా ఏటు వంటి ఆంక్షలు లేకుండాజిల్లాలోనిజర్నలిస్టులందరికీ అక్రిడే షన్లు మంజూరు చేయాలని, అలాగే నివాస స్థలాలు కూడా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.కోవిడ్ సమయంలో విధి నిర్వహణలో మృతి జర్నలిస్టుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని గత ప్రభుత్వం జీవో ఇచ్చిందే తప్ప ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని, కావున ఈ ప్రభుత్వమైనా వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అలాగే జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎప్పటినుంచో పెండింగ్లో ఉన్న మజీద్ యా కమిటీ సిఫారసులను అమలు చేయాలని ఏపీయూడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు ఎన్ వి. రమణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వార్త దినపత్రిక బ్రాంచ్ మేనేజర్,యూనియన్ సీనియర్ నాయకులు మూల అల్లూరి రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి. మోహన్ రెడ్డి, మాజీ కార్యదర్శి జివిఎల్ నరసింహారావు, ఏపీయుడబ్లూజే జిల్లా కోశాధికారి డి. బాబి, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె అన్ను, ప్రెస్ క్లబ్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు ఎస్ కె.మహబూబ్ సుభాని, సహాయ కార్యదర్శి బి.సురేష్, యూనియన్ నాయకులు టి.నారాయణ రెడ్డి , వేసపోగు రాజు, వై.సుబ్బారావు, మల్లిఖార్జున రావు,ఎస్ కె.కరీం, ఎస్ కె మస్తాన్, సుబ్రమణ్యం, అదినారాయణ, ఎస్ కె.షౌకత్, డాక్టర్లు రాంబాబు, కిరణ్ కుమార్రె రెడ్డి పాల్గొన్నారు.

## బంగారు బాల్యం వారోత్సవాల్లో సబ్ కలెక్టర్ వెంకట నాగ త్రివినాగ్

**సబ్ కలెక్టర్ను శాలువాతో సత్కరించిన ప్రధాన ఉపాధ్యాయులు, విద్యాధికారి**

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జిల్లా అపరిషత్ బాలుర ఉన్నపాఠశాలలో భాగంగాసమాజంలో ఆర్థిక పరిస్థితుల వల్ల నైతే నేమి, తల్లిదండ్రుల పేదరికం, విద్య లేకపోవడం, పిల్లలపై నిరాదరణ, బాల్య వివాహాలు వంటి విపరీత పరిస్థితుల్లో బాల బాలికలను విద్యావంతులను చేసేందుకు ప్రభుత్వం అనేకసంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి ,అనేక రకాల సంక్షేమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాల లు, హాస్టళ్లను చక్కగా నిర్వహించేలా కృషి చేస్తూనే ఇంకో పక్క వారి లో చైతన్య బావాలు వికశించేటట్లు అనేక కార్యక్రమాలు నడుపుతున్నట్లు , వాటిని చక్కగా వినియోగించుకుని ప్రగతి పథంలో నడవాలని.బంగారు బాల్యం వారోత్సవాలలో భాగంగా మూడో రోజైన శనివారం నాడు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం నందు నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సబ్ కలెక్టర్ వెంకట నాగ త్రివినాగ్ మాట్లాడుతూ బాల్యం, బాలల హక్కులు, బాల్యం విలువను తెలియజేస్తూ చైతన్యం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమ్మిళితం చేసి ఆ ఫలాలు నిరాదరణకు గురైన బాల బాలికలకు అందించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ మని బాలల హక్కుల పరిరక్షణకు చేస్తున్న కృషిని మనతో పంచుకోవడానికి, పిల్లలలో ఆ బీజాలు నాట డానికి ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో మార్కాపురం ఉపవిద్యా శాఖాధికారి బి.శామ్యూల్ జాన్మా ట్లాడుతూ విద్యావంతమైన, ఆరోగ్య కరమైన, బాల్య వివాహ రహితమైన, బాల కార్మిక రహితమైన ప్రకాశం జిల్లా ఆవిష్కృతమయ్యేలా బంగారు బాల్యం వారోత్సవాల సందర్భంగా మనం అందరం ప్రతిన బూనాల్సిన అవసరం ఉందని తెలియజేసారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల భద్రత, లింగ వివక్ష లేని ప్రకాశం అనే అంశాలలో వ్యాసరచన పోటీలు,బాలల స్నేహ పూరిత గ్రామాలు, అనే అంశంలో చిత్రలేఖనం పోటీలు, బాల కార్మికులు అక్రమ రవాణా లేని ప్రకాశం అనే అంశంపై వకృత్వ పోటీలు నిర్వహించ డంతోపాటు విజేతలయిన విద్యార్థులకు చక్కటి బహుమతులు అందజేశారు. సంస్థాగత నిర్మాణ లక్షణాలను అంది పుచ్చుకుని, నిర్మాణాత్మక కృషితో విద్యార్థుల భావి భవిష్యత్తు కు పునాది వేస్తూ, ఉపాధ్యాయుల సహకారంతో ప్రభుత్వంసమకూర్చే నాణ్యమైన వసతులను, విద్యను వారికి అందించి ఉత్తమ విద్యార్థి సమాజాన్ని సృష్టించవలసిన ఆవశ్యకత ప్రతీ ఉపాధ్యాయుడి పై ఉందని మున్సిపల్ కమీషనర్ పి.వి.యస్ నారాయణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి.. మార్కాపురం, మండల విద్యాశాఖాధికారులు రాందాస్ నాయక్..తుంబేటి శ్రీనివాస్. సీనియర్ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు ,శ్యామ్ శుభాకర్, వీరారెడ్డి ,ప్రభాకర్ రెడ్డి. జి.యల్. రమేష్..కాళంరాజు వేణుగోపాల్, సక్కు నాయక్, కొండయ్య ,విజయ భారతి. తదితరులు. పాల్గొన్నారు.

## శ్రీ భాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలి

**-రాయలసీమ హక్కులను కాపాడాలి-కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేయాలి**

**-మానవ హక్కుల కమిషన్, లోకాయుక్తల తరలింపు ఆపాలి**

**- జలసాధన సమితి**

ప్రజాభూమి, హిందూపురంటౌన్




శ్రీ భాగ్ ఒప్పందాన్ని అమలు చేసి రాయలసీమను సస్యశ్యామలం చేయాలని జలసాధన సమితి ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఇందిరాపార్క్ లో కల్లూరు సుబ్బారావు విగ్రహం వద్ద శ్రీ భాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జల సాధన సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, రాయలసీమ హక్కుల కోసం ఆనాడు జరిగిన శ్రీభాగ్ ఒడంబడికలో హిందూపురం వాసి కల్లూరు సుబ్బారావు సంతకం చేసిన వారిలో ఒకరని, ఆనాడు జరిగిన శ్రీభాగ్ ఒడంబడికలో కోస్తా తో సమానంగా తుంగభద్ర, కృష్ణా జలాలను, రాయలసీమకు అందిస్తామని, హైకోర్టు రాజధాని ఏది కావాలంటే అది రాయలసీమలో నెల కోల్పాలని, కోస్తా తో సమానంగా శాసన సభ్యులను రాయలసీమలో నియమించాలని ఒప్పందం జరిగిందన్నారు. ఈ మూడు ఒప్పందాలలో ఏ ఒప్పందం కూడా ఇంతవరకు అమలు జరగలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో కర్నూలును న్యాయ రాజధానిగా ఏర్పాటు చేసి కర్నూలులో మానహక్కుల కమిషన్, లోకాయుక్త ఏర్పాటు చేయడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ చంద్రబాబు ప్రభుత్వం తిరిగి లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ లను రాజధాని అమరావతి మార్పునకు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, హైకోర్టును, మానవ హక్కుల కమిషన్, లోకాయుక్త లను కర్నూలు లోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హంద్రీనీవా ప్రధాన కాలువను 6300 క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచుతూ అందుకు రూ.6,182 కోట్ల బడ్జెట్ కు పరిపాలన ఆమోదం తెలిపారని, అయితే ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 3850 క్యూసెక్కులకు మాత్రమే కాలువ వెడల్పుకు చేయటానికి ప్రయత్నాలు చేస్తున్నారని, హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని 10,000 క్యూ లకు పెంచాలని, అలాగే మడకశిర బ్రాంచ్ కెనాల్ సామర్థ్యాన్ని పెంచాలని, దీని ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలో హంద్రీనీవా ప్రధాన కాలువ నుండి పిల్ల కాలువల ద్వారా మూడు లక్షల 45 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు ఇవ్వాలని జల సమితి ప్రతినిధులు కోరారు. హంద్రీనీవా కాలువకు ప్రత్యేక బడ్జెట్లు విడుదల చేయాలని, సాగునీటి బడ్జెట్ లో రాయలసీమ ప్రాంతానికి కేవలం 15 -20% మాత్రమే కేటాయిస్తున్నారని, రాయలసీమలోని 46% భూభాగం ఉన్నదని, సాగునీటి బడ్జెట్ లో 46% రాయలసీమ ప్రాంతానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత రెండు నెలలుగా హంద్రీనీవా కాలువ పాడుతున్నప్పటికీ మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా హిందూపురం ప్రాంతానికి చెరువులకు నీరు అందించలేదని, వెంటనే కాలువ మరమ్మత్తులను చేసి హిందూపురం , మడకశిర పెనుకొండ ప్రాంతాల చెరువులు నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి అధ్యక్షులు, వెంకటరామిరెడ్డి, ఓపిడిఆర్ శ్రీనివాసులు, రచయిత సడ్లపల్లె చిదంబరెడ్డి, జలసాధన సమితి నాయకులు అమానుల్లా, జమీల్, చైతన్య తిప్పేస్వామి, కార్మిక నాయకుడు రవి, దాసరి హరి ,పర్యావరణ వేత్త భాస్కర్ రెడ్డి, పెన్షనర్ అసోసియేషన్ కార్యదర్శి లోకేష్, విశ్రాంత ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి, గంగిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు ఓబులేష్ , చైతన్య సంస్థ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ లను తరలించరాదు

**నేడు ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం : కేవీ. రమణ**

ప్రజాభూమి, అనంతపురము

లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ లను కర్నూలు నుంచి అమరావతికి తరలించడాన్ని నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ అనంతపురంలో ప్రెస్ క్లబ్ నందు ఆదివారం సాయంత్రం 3:30 గంటలకురౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కేవీ. రమణ తెలిపారు. ఈ సమావేశంలో రాయలసీమ అభివృద్ధి కాముకులు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, పాల్గొంటున్నారని పేర్కొన్నారు. కనుక, రాయలసీమ అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆయన కోరారు.

## మందకృష్ణను కలసిన లేపాక్షి ఎమ్మార్పీఎస్ నాయకులు



ప్రజా భూమి ,లేపాక్షి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా జాతీయ రహదారి మీదుగా వెళుతుండగా చిలమత్తూరు మండల కుడికొండ క్రాస్ వద్ద లేపాక్షి ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి స్వాగతం పలికారు. చాలా కాలం తర్వాత ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అనంతపురం జిల్లాకు రావడం హర్షదాయకమని లేపాక్షి ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. మాదిగల ఆత్మగౌరవాన్ని నిలిపిన మందకృష్ణ మాదిగ అందరికీ ఆదర్శప్రాయుడని వారు తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు మందకృష్ణ అడుగుజాడల్లో నడుస్తామని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు మందకృష్ణ మాదిగ చేసిన కృషి అనంతమన్నారు. నేటికీ తమ అభివృద్ధికి నిరంతరం పోరాటం చేసిన వ్యక్తుల్లో మందకృష్ణ ప్రథముడని పేర్కొన్నారు. మందకృష్ణను కలిసిన లేపాక్షి ఎమ్మార్పీఎస్ నాయకులలో నరసింహులు, మారేష్, నారాయణ, అంగడి అంజి తదితరులు ఉన్నారు.

## 19 నుండి ప్రత్యేక ఆధార్ శిబిరాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలో ఈ నెల 19వ తేదీ నుండి ప్రత్యేక ఆధార్ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి తెలిపారు. గతంలో ఆధార్ వివరాలను ఆధునీకరించని ప్రజలు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 19, 26వ తేదీల్లో చలివెందల, 20, 27వ తేదీల్లో మలుగూరు, 21, 28వ తేదీల్లో కగ్గల్లు, 22, 29వ తేదీల్లో బాలంపల్లి, 19 26వ తేదీల్లో కొలిపి గ్రామాల పరిధిలో ఆధార్ నవీనికరణ జరుగుతుందన్నారు. అదేళవిధంగా 20, 27వ తేదీల్లో పూలకుంట, 21, 28వ తేదీల్లో కిరికెర-1, కిరికెర-3, 22, 29వ తేదీల్లో కిరికెర-2, 1926వ తేదీల్లో చౌళూరు-1, 20, 27వ తేదీల్లో తూమకుంట, 21, 28వ తేదీల్లో సంతేబిదనూరు, 22, 29వ తేదీల్లో చౌళూరు-2 గ్రామాల్లో మొబైల్ ఆధార్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి వివరించారు.



## ఆర్థిక అంతరాల కుబేర

ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కుబేర'. శేఖర్ కమ్ముల దర్శకుడు. ఓ పాట మినహా చిత్రీకరణ పూర్తయింది. ఈ నెల 15న టీజర్‌ను విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో నాగార్జున, ధనుష్ భిన్న ధృవాలుగా కనిపిస్తున్నారు. మురికివాడలో పిల్లల నడుమ ఏదో అన్వేషిస్తున్నట్లుగా రష్మిక మందన్న లుక్ ఆసక్తినిరేకెత్తిస్తున్నది. సమాజంలోని ఆర్థిక అంతరాలు, సామాజిక పరిస్థితులను చర్చిస్తూ ఓ వినూత్నమైన కాన్సెప్ట్‌తో దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించిందని, టీజర్‌లో సినిమా కాన్సెప్ట్‌ను రివీల్ చేస్తామని మేకర్స్ తెలిపారు. శ్రీవెంకటేశ్వర సినిమాస్, అమిగోస్ క్రియేషన్స్ పతాకంపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## ఆకాశంలో ఒక తార

ఓ విధంగా సాయిపల్లవిని సౌతిండియన్ లేడీ సూపర్‌స్టార్ అనొచ్చు. భాషలకూ, ప్రాంతాలకూ అతీతంగా అభిమానులున్నారామెకు. తనకోసమే థియేటర్లకెళుతున్న ప్రేక్షకులు కూడా కోకొల్లలు. నిజం చెప్పాలంటే హీరోలతో సమానమైన ఇమేజ్ ఆమెది. రీసెంట్‌గా 'అమరన్'లో ఇందుగా నట విశ్వరూపమే చూపించేసింది సాయిపల్లవి. సినిమాలను ఎన్నుకునే విషయంలోనూ ఈ మలయాళ మందారం ఆచితూచి అడుగులేస్తున్నది. ప్రస్తుతం ఆమె తెలుగులో 'తండేల్' సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. దేశభక్తి నేపథ్యంలో సాగే ప్రేమకథ ఇది. ఇదిలావుంటే.. తాజాగా మరో తెలుగు సినిమాకు సాయిపల్లవి సంతకం చేసిందట. పవన్ సాదినేని దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా రూపొందనున్న ఈ సినిమాకు 'ఆకాశంలో ఒక తార' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. స్వప్న సినిమాస్, గీతా ఆర్ట్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ ఏడాది జూలైలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది. కానీ కథానాయిక పేరును మాత్రం ధృవీకరించలేదు. తాజా సమాచారం ప్రకారం ఆ పాత్రకు సాయిపల్లవి ఓకే అయ్యిందని తెలుస్తున్నది. సాయిపల్లవికి కూడా కథ బాగా నచ్చిందట. ఈ పాన్ ఇండియా సినిమా షూటింగ్ నెలాఖరున మొదలు కానున్నట్టు తెలుస్తున్నది.



## సంక్రాంతికి వస్తున్నాం

అగ్ర కథానాయకుడు వెంకటేష్ నటిస్తున్న తాజా చిత్రానికి 'సంక్రాంతికి వస్తున్నాం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అనిల్ రావిపూడి దర్శకుడు. ఎఫ్-2, ఎఫ్-3 చిత్రాల తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న మూడో చిత్రమిది కావడం విశేషం. దీంతో ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు ఏర్పడ్డాయి. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. శుక్రవారం టైటిల్‌ను ప్రకటించడంతో పాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. హీరో, ఆయన భార్య, మాజీ ప్రేయసి మధ్య నడిచే ట్రయాంగిల్ క్రైమ్ ఎంటర్‌టైనర్ ఇదని, ఆద్యంతం హాస్యప్రధానంగా ఆకట్టుకుంటుందని చిత్ర బృందం పేర్కొంది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్యారాజేష్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, రచన-దర్శకత్వం: అనిల్ రావిపూడి.



## అదే విజయానికి కారణం

'బ్యాంకింగ్, ఫైనాన్స్ కాన్సెప్ట్స్‌తో తెలుగులో ఎక్కువ సినిమా రాలేదు. ఈ బ్యాక్‌గ్రౌండ్‌లో మంచి ఫ్యామిలీ డ్రామాను అందించాలనే ప్రయత్నంలోనే 'లక్కీ భాస్కర్' సినిమా చేశాం. ప్రేక్షకులకు కొత్త కంటెంట్‌ను అందించామనే సంతృప్తి ఉంది. సోషల్‌మీడియాతో పాటు ఎక్కడా ఈ సినిమా గురించి ఒక్క నెగెటివ్ కామెంట్ రాలేదు. ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుందన్నది' అన్నారు నిర్మాత సూర్యదేవర నాగవంశీ. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఆయన నిర్మించిన తాజా చిత్రం 'లక్కీ భాస్కర్' ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. దుల్కర్ సల్మాన్, మీనాక్షి చౌదరి జంటగా నటించిన ఈ చిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన థాంక్స్‌మీట్‌లో నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ 'విడుదలైన అన్ని కేంద్రాల్లో అద్భుతమైన కలెక్షన్స్ రాబడుతోంది. లాంగ్‌రన్‌లో ఈ సినిమా ఇంకా అద్భుతమైన వసూళ్లను సాధిస్తుందనే నమ్మకం ఉంది. బాలకృష్ణ 109వ సినిమాకు సంబంధించిన విడుదల తేదీని వారం రోజుల్లో ప్రకటిస్తాం' అన్నారు. 'ప్రీమియర్‌షోల నుంచే ఈ సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చింది. మలయాళం, తమిళంలో కూడా మంచి స్పందన లభిస్తున్నది. ఈ సినిమాలో హీరో గెలిచిన ప్రతీసారి తామే గెలిచినట్లు ప్రేక్షకులు భావిస్తున్నారు. ఆ పాయింటే విజయానికి కారణమైంది' అన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు రాజ్‌కుమార్ కూడా పాల్గొన్నారు.

## నాని మాస్ అవతారం

'హిట్' ఫ్రాంచైజీలో ఇప్పటివరకూ వచ్చిన రెండు సినిమాలు బాగా ఆడాయి. త్వరలో ఈ ఫ్రాంచైజీ నుంచి మూడో సినిమా రానుంది. నాని ఇందులో హీరో. 'హిట్: ది థర్డ్ కేస్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. డా.శైలేష్ కొలను దర్శకత్వంలో ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఈ సినిమాకు చెందిన పవర్‌ఫుల్ యాక్షన్ ప్యాక్డ్ పోస్టర్‌ని విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో నాని ఉద్రేకపూరితంగా కనిపిస్తున్నారు. ఓ ఫైర్ రాడ్‌తో విలన్‌ని కొడుతున్న ఈ పోస్టర్ మాస్ ప్రేక్షకులకు నచ్చేలా ఉంది. ఇందులో నాని హిట్ ఆఫీసర్‌గా కనిపించనున్నాడు. ఇందులో నాని మేకోవర్, ఇంటెన్స్ స్క్రీన్ ప్రజెన్స్ ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్‌కు గురిచేస్తుందని మేకర్స్ తెలిపారు. శ్రీనిధి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది మే1న విడుదల కానుంది. ఈ చిత్రానికి కెమెరా: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జె.మేయర్, నిర్మాణం: వాల్‌పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్.



## ఖురేషీ అబ్రహమ్‌గా



మోహన్‌లాల్ బ్లాక్‌బస్టర్ 'లూసిఫర్'కి సీక్వెల్ రానుంది. 'ఎల్2 ఎంపురాన్' పేరుతో రూపొందుతోన్న ఈ చిత్రానికి పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకుడు. లైకా ప్రొడక్షన్స్ సమర్పణలో సుభాస్కరన్, ఆంటోని పెరుంబవూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న ఈ చిత్రం విడుదల కానుంది. తొలి భాగం బ్లాక్‌బస్టర్ కావడంతో మలిభాగంపై అంచనాలు భారీగా ఉన్నాయని, ఖురేషి అబ్రహమ్‌గా ఇటీవల విడుదల చేసిన మోహన్‌లాల్ ఫస్ట్‌లుక్ అభిమానుల్లో అంచనాలు పెంచేసింది. మోహన్‌లాల్ ఇందులో అత్యంత శక్తిమంతమైన పాత్ర పోషిస్తున్నారని, ఆయనతోపాటు కొందరు సౌత్ స్టార్లు కూడా ఈ సినిమాలో భాగం కానున్నారని మేకర్స్ తెలిపారు. జయేద్ మసూద్‌గా పృథ్వీరాజ్ నటిస్తున్న ఈ చిత్రంలో టివినో థామస్, మంజు వారియర్, సానియా అయ్యప్పన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా: సుజిత్ వాసుదేవ్, సంగీతం: దీపక్‌దేవ్, నిర్మాణం: ఆశీర్వాద్ సినిమాస్.

## తాతామనవళ్ల వినోదం

హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'బ్రహ్మ ఆనందం'. ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం ఈ సినిమా నుంచి రాజా గౌతమ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో రాజా గౌతమ్ సంప్రదాయ దుస్తుల్లో కనిపిస్తున్నారు. ఈ సినిమాలో బ్రహ్మానందం, రాజా గౌతమ్ తాత, మనవళ్లుగా నటిస్తున్నారని, ఆద్యంతం హాస్యప్రధానంగా సాగే చిత్రమిదని మేకర్స్ తెలిపారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: శాండిల్య, రచన-దర్శకత్వం: ఆర్‌వీఎస్ నిఖిల్.





ఓదెల గ్రామంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా, సంపత్‌నంది రాసిన కథతో రూపొంది..

## అతనో పీడకల

ఓటీటీ ప్రేక్షకుల్ని అలరించిన 'ఓదెల రైల్వే స్టేషన్' చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతోన్న చిత్రం 'ఓదెల 2'. తమన్నా భాటియా ఇందులో నాగ సాధువుగా లీడ్‌రోల్ చేస్తున్నది. సంపత్‌నంది కథతో అశోక్ తేజ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రానికి డి.మధు నిర్మాత. నటుడు వశిష్ట ఎన్ సింహ ఇందులో తిరుపతిగా మెయిన్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. ఆయన పాత్రను పరిచయం చేస్తూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో వశిష్ట ముఖం సగం పుర్రెగా, సగం మనిషిగా పాక్షికంగా మాత్రమే కనిపిస్తున్నది. ఈ భయంకరమైన లుక్ అతని నైజాన్ని తెలియజేస్తున్నదని మేకర్స్ తెలిపారు. ఈ భక్తిరస యాక్షన్ థ్రిల్లర్‌లో వశిష్ట ఒక భయంకరమైన రాక్షస పాత్రలో కనిపించబోతున్నారని, ఓదెల గ్రామానికి అతను ఓ పీడకల అని మేకర్స్ చెప్పారు. హెబ్బా పటేల్, యువ, నాగమహేశ్, వంశీ, గగన్ విహారి, సురేందర్‌రెడ్డి తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్ ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాణం: మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్‌వర్క్స్.



## 'క' సినిమాతో కల నెరవేరింది


''క' సినిమాకు అద్భుతమైన స్పందన లభిస్తున్నది. థియేటర్లో ప్రేక్షకులు స్టాండింగ్ ఓవేషన్ ఇస్తున్నారు. ఈ కథ అనుకున్నప్పుడు ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో అని భయపడ్డాం. కానీ అన్ని వర్గాల వారు ఈ కథకు కనెక్ట్ అయ్యారు' అన్నారు దర్శక ద్వయం సుజీత్, సందీప్. వీరిద్దరి దర్శకత్వంలో కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా నటించిన పీరియాడిక్ థ్రిల్లర్ 'క' ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సుజీత్ మాట్లాడుతూ 'మేమిద్దరం అన్నదమ్ములం. ఇండస్ట్రీలో మాకు ఎలాంటి పరిచయాలు లేవు. అయితే కథా రచన మీద ఇద్దరికీ ఆసక్తి ఉండేది. ప్రేక్షకులకు ఓ యూనిక్ పాయింట్‌తో కథ చెప్పాలనే ఉద్దేశంతో 'క' స్క్రిప్ట్ సిద్ధం చేశాం. ఈ కథను పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో చెబితే మరింత ఎక్సైటింగ్‌గా ఉంటుందని భావించాం. మధ్యాహ్నమే చీకటి పడటం అనేది తెలంగాణలోని ఓ గ్రామంలో జరుగుతుందని చదివాం. ఆ పాయింట్‌ను కృష్ణగిరి అనే గ్రామానికి అడాప్ట్ చేశాం. ఈ కథ విన్న ప్రతి ఒక్కరు యూనిక్ పాయింట్ అని మెచ్చుకున్నారు. దాంతో సినిమా విజయంపై నమ్మకం పెరిగింది' అన్నారు. సందీప్ మాట్లాడుతూ 'ఒకప్పుడు థియేటర్స్ దగ్గర హౌస్‌ఫుల్ బోర్డులు కనపడేవి. ఇప్పుడు మా సినిమాకు అలా హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించడం ఆనందంగా ఉంది. భవిష్యత్తులో కూడా మేము వినూత్న కథా చిత్రాలను తెరకెక్కిస్తాం. ఇంటర్నేషనల్ రేంజ్ ఉన్న ఐడియాస్‌తో ఈ సినిమాలు తీయాలనుకుంటున్నాం' అని చెప్పారు.



## స్టైలిష్ రాబిన్‌హుడ్


నితిన్, శ్రీలీల జంటగా రూపొందుతోన్న యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ 'రాబిన్‌హుడ్'. వెంకీ కుడుముల దర్శకుడు. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. దీపావళి పర్వదినం సందర్భంగా మేకర్స్ ఈ సినిమా స్పెషల్ పోస్టర్‌ని విడుదల చేశారు. నితిన్ స్టైలిష్‌గా మాసీవ్‌గా ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా టీజర్ విడుదల కానుంది. మైత్రీమూవీమేకర్స్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సాయిశ్రీరామ్, సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్.

## యథార్థ సంఘటనల ఆధారంగా



1980 కాలంలో జగిత్యాల చుట్టుపక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'జితేందర్ రెడ్డి'. రాకేష్ వర్రే టైటిల్ రోల్ చేశారు. విరించి వర్మ దర్శకుడు. ముదుగంటి రవీందర్‌రెడ్డి నిర్మాత. ఈ నెల 8న సినిమా విడుదల కానుంది. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కి మంచి స్పందన వస్తున్నదని, కాలేజీ రోజుల నుంచీ ప్రజా సమస్యలపై పోరాడటమేకాక, దేశం కోసం ధర్మం కోసం నక్సలైట్లతో జితేందర్‌రెడ్డి చేసిన యుద్ధమే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తమని మేకర్స్ తెలిపారు. వైశాలిరాజ్, రియా సుమన్, ఛత్రపతి శేఖర్, సుబ్బరాజు, రవిప్రకాశ్ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: వీఎస్ జ్ఞానశేఖర్, సంగీతం: గోపీసుందర్, సహనిర్మాత: ఉమా రవీందర్.

## ది డెవిల్ ఈజ్ వెయిటింగ్



లోకేష్ అజ్ల్స్ దర్శకత్వంలో 'లెవన్' పేరుతో ఓ రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ తెరకెక్కుతున్నది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ చిత్రంలో నవీన్‌చంద్ర ముఖ్య పాత్రధారి. రేయా హరి కథానాయికగా నటిస్తూ అజ్మల్‌ఖాన్‌తో కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ నెల 22న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా రిలీజ్‌డేట్ పోస్టర్‌ని విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో నవీన్‌చంద్ర ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ సినిమాకోసం శ్రుతిహాసన్ పాడిన 'ది డెవిల్ ఈజ్ వెయిటింగ్' సాంగ్ ఇప్పటికే ఆడియన్స్‌ని అలరిస్తున్నదని, ఆసక్తిని రేకెత్తించే ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఇదని మేకర్స్ చెబుతున్నారు. శశాంక్, అభిరామి, దిలీపన్, రిత్విక, అడుకలం నరేన్, రవివర్మ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కార్తీక్ అశోక్, సంగీతం: డి.ఇమ్మాన్, సహనిర్మాత: గోపాలకృష్ణ.ఎం, నిర్మాణం: ఏఆర్ ఎంటర్టైన్మెంట్.



## సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర'

సుధీర్‌బాబు హీరోగా నటిస్తున్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర'. వెంకట్ కల్యాణ్ దర్శకుడు. సుధీర్ బాబు ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్నది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పూర్వ నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలో హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌బాబు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'శాస్త్రీయ, పౌరాణిక అంశాల కలబోతగా ఈ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశాం. ఈ రెండు భిన్న ప్రపంచాలు తెరపై ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతాయి. అబ్బురపరిచే విజువల్స్‌తో ఈ సినిమాను రూపొందించబోతున్నాం' అన్నారు. భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నామని నిర్మాతలు ప్రేరణ అరోరా, శివివన్ నారంగ్, నిఖిల్ నంద, ఉజ్వల్ ఆనంద్ తెలిపారు.

# పది మద్యం బాటిల్లు స్వాధీనం ఒకరి అరెస్టు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం మండలంలోని, వంతాటి పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని మద్యం 10 బాటిల్స్ స్వాధీనం స్వాధీనం చేసుకున్నారుఈ సందర్భంగా ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ శనివారం మాట్లాడుతూ అక్రమ మద్యం జోరుగా విక్రయిస్తున్నట్లు మాకు రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి వంతాటిపల్లి గ్రామ సమీపన అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి 10 లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని బద్వేల్ కోర్టుకు హాజరు పరిచామని అన్నారు ఈ కార్యక్రమంలో కడప ఎక్సైజ్ స్క్వాడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి, ఎస్సై, అమీర్ ఖాన్ భాష సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం

## - శరణు ఘోషతో మార్మోగిన ఎర్రబల్లె





ప్రజాభూమి, పులివెందుల టౌన్

పులివెందుల మండలంలోని ఎర్రబల్లె గ్రామంలో అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. పులివెందులకు చెందిన గురుస్వామి వెంకటరామిరెడ్డి, అంబకపల్లె కు చెందిన గురు స్వామి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించి, అనేక రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఎర్రబల్ల గ్రామం మార్మోగింది. ఈ మహాపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు ఆలపించారు. అలాగే ఎర్రబల్లె గ్రామానికి చెందిన నారాయణస్వామి 18వ పడి కావడంతో ఈ మహా పడిపూజ కార్యక్రమంలో మధ్యాహ్న భిక్ష ఏర్పాటు చేశారు అనంతరం సాయంత్రం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు రాత్రి 7 గంటలకు ముదిగుబ్బకు చెందిన గురుస్వామి బ్రహ్మయ్య ఆచారి ఆధ్వర్యంలో అగ్నిగుండ కార్యక్రమం నిర్వహించారు స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తులు అగ్నిగుండంలో నడిచారు అయ్యప్ప మాల ధరించిన భక్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నేడు అయ్యప్ప స్వామికి మహా పుష్పయాగం

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని కోతి సమాధి వద్ద ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో నేడు అయ్యప్ప స్వామికి మహా పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు గురుస్వామి వెంకటరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయంలో తెల్లవారుజాము నుంచే అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు అలాగే రాత్రి 7 గంటలకు స్వామివారికి మహా పుష్పయాగం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయ, కర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకోవాలని ఆయన కోరారు అలాగే భక్తులకు రాత్రి అల్పాహార భిక్ష ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

# ఘనంగా ముగిసిన శ్రీ గౌరీదేవి ఉత్సవాలు





ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లెలోని బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీ గౌరీదేవి దేవస్థానంలో నేటితో శ్రీ గౌరీదేవి కార్తీక మహోత్సవాలు ముగిశాయని తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 11వ తేది నుండి ప్రారంభమైన ఉత్సవాలు శనివారం శ్రీ గౌరీదేవి నిమజ్జనంతో ఘనంగా ముగిశాయని వేంపల్లె బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కులాయప్ప, కటిక చంద్రశేఖర్ లు తెలిపారు. కార్తీక మహోత్సవాల్లో ప్రతిరోజూ ఆలయ అర్చకులు శంకరమంచి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో గౌరీ దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, మహామంగళ హారతి, నివేదన, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఉభయ దారుల పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఐదు రోజులపాటు కార్తీక మాస మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. 5 రోజులు శ్రీ గౌరీదేవి శ్రీ రాజరాజేశ్వరి దేవిగా, శ్రీ మహాలక్ష్మి దేవిగా, శ్రీ అన్నపూర్ణా దేవిగా, శ్రీ సరస్వతి దేవిగా, శ్రీ మంగళ గౌరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ అధ్యక్షులు కొత్తూరు రెడ్డయ్య, ఆరుశేర్ల రంగయ్య,ఆకుతోట సంఘం, మహిళా మండలి కార్యవర్గ సభ్యులు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు మానసిక ప్రశాంతతకు ఆరామాలు

ప్రజాభూమి, వేంపల్లె



కంప్యూటర్ యుగంలో కూడా గ్రంథాలయాలు మనుషుల మానసిక సామర్థ్యాన్ని ప్రశాంతతను కాపాడడానికి ముఖ్యమైన ఆరామాలుగా నిలిచాయని ప్రముఖ చరిత్రకారుడు బాలకొండ గంగాధర్ పేర్కొన్నారు. వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలల్లో భాగంగా శనివారం గ్రంథాలయాలు మరియు దాని ప్రాధాన్యత పై అవగాహన సదస్సును ఏర్పరిచి విద్యార్థులకు గ్రంథాలయ ప్రాముఖ్యత విశేషాలను గ్రంథాలయ శాఖధిపతి పొట్లన్నగారి మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగలక్ష్మి దేవి, రేష్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# పేదలను ప్రేమించే వాడే నిజమైన ధనవంతుడు

**ధనాన్ని సంపాదిస్తేనే సరిపోదు విశాల హృదయం కలిగి ఉండాలి**

**మనం ప్రతిరోజు వాడే పదార్థాలతోని హృదయ సంబంధిత వ్యాధుల నివారణ సాధ్యం**

**జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మదరసా నిర్వాహకులు ఆయుర్వేద వైద్యులు క్వారీ అబ్దుల్ సుభాన్**





ప్రజా భూమి ఒంటిమిట్ట:

ధనాన్ని సంపాదిస్తేనే సరిపోదు విశాల హృదయం కలిగి ఉండాలని పేదలను ప్రేమించే వాడే నిజమైన ధనవంతుడని ఒంటిమిట్ట మండలం మలకాటుపల్లి సమీపంలో ఉన్న జామియా నూర్ల ఇస్లామిక్ ట్రస్ట్ మదరసా నిర్వాహకులు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ క్వారీ అబ్దుల్ సుభాన్ అన్నారు,శనివారం నాడు నిరుపేదలకు కన్నబిడ్డల ఆదరణ లేని అభాగ్యులకు వికలాంగులకు అనేక వ్యాధులు, రుగ్మతలతో బాధపడుతున్న చిన్నారులకు మసీదులలో పనిచేసే ఇమామ్లకు,మౌజనులకు పెన్షన్ల రూపంలో ప్రతి ఒక్కరికి నగదును అందజేసి ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆయుర్వేద మందులను ఉచితంగా అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఇంట్లో దొరికే వస్తువులతోనే హృదయ సంబంధిత వ్యాధులను దూరం చేసుకోవచ్చని చాలా సులభతరం అని అన్నారు 15 రోజులు పాటు ప్రతి రోజు తమలపాకు,అల్లం,వెల్లుల్లి, తేనె,సమపాళ్లలో సేవించడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు నయం అయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు.అలాగే నిమ్మరసం, అల్లం,వెల్లుల్లి, తేనె, ఆపిల్ వెనిగర్, సమపాళ్లల్లో సేవించడం వల్ల హృదయంలో ఉండే హోల్స్ క్లియర్ అవుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు,అనంతరం మద్రాస ఏర్పాటు చేసిన నాటినుండి వేలాదిమంది పేద విద్యార్థిని,విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దడం జరిగిందని దాతల సహకారంతో దశాబ్ద కాలం నుండి పేదలకు పెన్షన్ల పంపిణీ చేస్తున్నాం అని ఆయన అన్నారు అలాగే ప్రస్తుత నాగరిక సమాజంలో ఎక్కడ చూసినా ఫాస్ట్ ఫుడ్ కల్చర్కు అధికం అయిందని పంటలు అధికంగా ఎరువులు మందులు వాడి పండిస్తున్నడంతో వాటి ద్వారా పండే పంటలు ఆహారంగా తీసుకోవడం వలన ప్రధానంగా గ్యాస్ ట్రబుల్, షుగర్, బిపి, థైరాయిడ్, క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడుతున్నారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు అని అన్నారు ఉత్సాహంగా ఉండాల్సిన యువకులు శక్తిహీనులుగా జీవిస్తున్నారని ఆయన గుర్తు చేశారు,ఇది గుర్తించిన ప్రతి ఒక్కరు సహజంగా పండే నాణ్యమైన ఆహార పదా ర్థాలను తీసుకొని రాగులు,సొద్దులు,జొన్నలు,సిరి ధాన్యాలు అయినటువంటి కొర్రలు,అంటుకొరలు,ఊదలు, వంటి ఆహార పదార్థాలు స్వీకరిస్తూ నిత్యం దైవ ప్రార్థన, వ్యాయామం, సారీక శ్రమ చేస్తూ ఆరోగ్యవంతులుగ కుటుంబ సభ్యులతో జీవించాలని ఎలాంటి శారీరిక రుగ్మతలు ఉన్నప్పటికీ ఆయుర్వేద మందులు వాడడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ఆయన అన్నారు ఆయుర్వేద వనమూలికలను ఎంతో కష్టపడి సేకరించి వాటి ద్వారా మందులను తయారు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఎవరైనా ఆయుర్వేదం పై మక్కువ ఉన్న దాతలు ఆర్థికంగా ప్రోత్సహించి సహకరించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్లా,శుక్రు మియా, సయ్యద్ మస్తాన్, బిలాల్,తదితరులు పాల్గొన్నారు

# భూకబ్జాలతో లబ్ధి మీకు - ఆరోపణలు మాకా

**టిడిపి నేతలు భూకబ్జాలు చేస్తున్నారని వైకాపా నాయకులు నిరూపిస్తారా**

**ఆర్డీవోకు ఎంపీఅవినాష్ రెడ్డి ఫిర్యాదు చేయడం హాస్యాస్పదం**

**ప్రభుత్వ భూములు కబ్జా చేసింది మీ బంధువులు, మీ పి.ఏ నే**

**మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి**



ప్రజాభూమి, పులివెందుల

పులివెందులలో టిడిపి నాయకులు భూకబ్జాలు చేస్తున్నారని ఆర్డిఓకు ఎంపీ అవినాష్ రెడ్డి ఫిర్యా దు చేయడం హాస్యాస్పదంగా ఉందని మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అన్నారు. శనివారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి నాయకులు, మా కుటుంబ సభ్యులు గానీ ఎక్కడ భూకబ్జాలు చేయలేదని మీ కుటుంబంలోనే తొండూరు మండలంలో 200 ఎక రాలు ప్రభుత్వభూమి కబ్జా చేశారన్నారు. మీ పిఏ రాఘవరెడ్డి 50 ఎకరాలఅటవీ భూములను సాగు చేస్తున్నారని ఆయన అన్నారు. కేవలం తొండూరు మండలంలో ఎకరా భూమి 50వేల రూపాయలతో ప్రభుత్వ భూమిని కొన్నట్లు చూపించి అక్రమ రిజి స్ట్రేషన్లు చేయించుకున్నది మీరు కాదా అన్నారు. ఈ భూమిపై విచారణ జరిగితే ఎమ్మార్వో, కింది స్థాయి ఉద్యోగులు, సబ్ రిజిస్ట్రార్ ఇంటికి పోవడం ఖాయం అన్నారు. మున్సిపల్ చైర్మన్ కదిరి రోడ్డు లో 16ఎకరాలు ప్రభుత్వభూమిని ఆక్రమించడం వాస్తవం కదా అన్నారు. కాదంటే తాము ఆ భూమి ని భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేస్తామన్నా రు. దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి దొండ్ల వాగు గ్రామ సమీపంలో 30 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్ర మించుకున్నది వాస్తవం కాదా అన్నారు. వైయస్ అవినాష్ రెడ్డి వెనుకేసుకొస్తున్న వారంతా భూ బకాసురులే అన్నారు. పులివెందుల నియోజకవ ర్గంలో వైకాపా ప్రభుత్వంలో ఎవరైనా భూముల ఆక్రమించి ఉంటే పులివెందుల ఆర్డీవోకు, పులివెం దుల డిఎస్పి కి, టిడిపి కార్యాలయంలో తనకు ఫిర్యాదు చేస్తే వారి భూములు వారికి పెంచేందుకు కృషి చేస్తామన్నారు. పులివెందుల లో జరిగిన ప్రభుత్వ భూముల ఆక్రమణలపై రెవిన్యూ మంత్రికి ఫిర్యాదు చేసి, విచారణ చేయిస్తామని ఆయన అన్నారు. తాను గాని నా కుటుంబ సభ్యులు గానీ ఎవరైనా ఒక సెంటు ప్రభుత్వ భూమి కబ్జా చేసిన ట్లు నిరూపిస్తే వైఎస్ కుటుంబ సభ్యులకు క్షమాపణ చెప్పి రాజకీయాలనుండి విరమించుకుంటా అన్నా రు. అలాగే వేంపల్లి లో జడ్పిటిసి గండి రోడ్డులో ప్రభుత్వ భూమిని ఆక్రమించి బాడుగులకు ఇచ్చు కున్నది వాస్తవం కదా అన్నారు.మల్లేల లో పేద ప్రజలకు అసైన్మెంట్ కమిటీలో భూములు ఇస్తే వైకాపా నాయకుడు తన ఇంటిలో పెట్టుకొని వైకాపాకు ఓట్లు వేసి వచ్చినాక ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఎన్నికల అయిపోయినాక వారికి పాసు బుక్కులు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. మీరు చేసిన భూకబ్జా లన్నిటిని ఎంక్వైరీ చేసి బయటకి తీస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, షబ్బీర్,బాలస్వామి రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సీమకు ఐదు నెలల్లో పది అన్యాయాలు

## - తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

ప్రజాభూమి, కడప



గడిచిన ఐదు నెలల సిఎం చంద్రబాబు పాలనలో రాయలసీమకు పది అన్యాయాలు, మోసాలు, ద్రోహాలు జరిగాయని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడ సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని సిఎం చంద్రబాబు అమరావతికి తరలించారన్నారు. మెడికల్ కళాశాలకు ఎన్ఎంసి 50 సీట్లు మంజూరు చేస్తే.. వీటిని చంద్రబాబు ప్రభుత్వం వద్దని కేంద్రానికి లేఖ రాసిందన్నారు. దీంతో వచ్చిన 50 సీట్లు కోల్పోయారన్నారు. అలాగే జిల్లాలో ఉక్కు కర్మాగారం, బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీపై ప్రస్తావనే లేదన్నారు. కర్నూలులో ఉన్న సీబీఐ కోర్టు, లోకాయుక్త, ఏపిఇఆర్సి, వక్ఫ్ ట్రిబ్యునల్, కృష్ణానది యాజమాన్య బోర్డు, జాతీయ మానవ హక్కుల కమీషన్ లకు సంబంధించిన కార్యాలయాలను అమరావతికి తరలించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అధికార, అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ పూర్తి కేంద్రీకరణ వైపు పయనించడం విడ్డూరమన్నారు. రాయలసీమ రతనాల సీమ చేస్తామని చెబుతూ మరోవైపు తీరని అన్యాయం చేయడం గర్హనీయమన్నారు. సీమలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించవద్దని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. లేదంటే రాయలసీమ పొలిమేరల నుండి కూటమి పార్టీలను ప్రజలు తరిమి కొడతారు.. తస్మాత్ జాగ్రత్త అని తులసిరెడ్డి హెచ్చరించారు.

# రాయలసీమలో న్యాయరాజధాని కొనసాగించాలి

- శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని ఇవ్వాలి
- హైకోర్టు న్యాయ కార్యాలయాలు లా యూనివర్సిటీ కర్నూల్ నుండి తరలించద్దు
- రాయలసీమకు 400 టీఎంసీల నికర జలాలు కేటాయించాలి
- వైఎస్సార్సీపీ ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి



ప్రజాభూమి, అనంతపురము

రాయలసీమలో న్యాయరాజధాని కొనసాగించాలని, అలాగే వైయస్సార్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన సంస్థలను తరలించరాదని వైఎస్సార్సీపీ ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డిడిమాండ్ చేశారు. శంరనివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాయలసీమకు శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం న్యాయ రాజధాని ఏర్పాటు చేసి హైకోర్టు నేషనల్ లా యూనివర్సిటీని రూ.1000 కోట్లతో ప్రారంభించి పనులు మొదలు పెట్టి లోకాయుక్త, మానవ హక్కుల ఏపీ ఈఆర్సీ, వక్ఫ్ ట్రిబ్యునల్, సిబిఐ ప్రధాన కార్యాలయాలు కర్నూల్ కు కేటాయించి రాయలసీమకు న్యాయం ఒక ప్రభుత్వం న్యాయం చేసిందన్నారు. అయితే, ఇప్పుడు వచ్చిన కూటమి కొత్త ప్రభుత్వం తిరిగి అమరావతిలో సంస్థలని పెట్టాలని ప్రయత్నాలు చెయ్యడం రాయలసీమ కు తీరని అన్యాయం చేసినవారవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. కనుక తెలుగుదేశం ప్రభుత్వం రాయలసీమలో ఏకపక్షంగా విజయం సాధించినా.. రాయలసీమకు అన్యాయం చెయ్యడం దారుణమన్నారు. విభజన చట్టం ప్రకారం అనంతపురం జిల్లాకు కేటాయించిన ఎయిమ్స్ ఆసుపత్రిని మంగళగిరిలో నెలకొల్పి అనంతపురం జిల్లాకి ద్రోహం చేసారని విమర్శించారు. ఇప్పటికైనా దేశంలోనే అత్యల్ప వర్షపాతంలో రెండవ స్థానం అనంతపురం జిల్లా కొనసాగుతున్నదన్నారు. కనుక వెంటనే రాయలసీమకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

# కలెక్టర్ కలిసిన మాజీఎమ్మెల్సీ బీటెక్ రవి




ప్రజాభూమి, పులివెందుల

కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మాజీ ఎమ్మెల్సీ పులివెందు ల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)తొండూరు మండల టిడిపి ఇన్చార్జ్ శివ మోహ న్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి, సారెడ్డి గంగాధర్ రెడ్డిలు శనివా రం మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా పులివెందుల నియో జకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను త్వరిత గతిన పూర్తి చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందిస్తూ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని బీటెక్ రవికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చక్రాయ పేట మండల టీడీపీ నాయకులు అశోక్, చంద్ర తదితర టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాభూమి, వేంపల్లె

సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం చర్మవ్యాధుల ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సేవా సమితి సభ్యులు తెలిపారు. ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ ఉదయ్ కిరణ్ రాజా సంబంధిత వ్యాధులపై వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. స్థానిక కడప రోడ్డులో ఉన్న శ్రీషిర్డీసాయి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత విద్య శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. వైద్య పరీక్షలు, మందులు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలతో పాటు చూట్టు ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సేవ సమితి సభ్యులు కోరారు. మరిన్ని సమాచారం కోసం కె.సాయినాథ్ 9985308947, పి.గోవర్ధన్ 9440643643 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ఆధార్ స్పెషల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాభూమి, పులివెందుల

ఆధార్ నమోదు కేంద్రాలలో ఆధార్ సేవలను వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో ప్రజలకు తెలియజేశారు రాష్ట్రంలో చాలామంది ప్రజలకు ఆధార్ కార్డులు బయోమెట్రిక్, డాక్యుమెంట్స్ పెండింగులో ఉండడం వలన ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆధార్ స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈనెల 19, 20వ తేదీన పట్టణంలోని అహోబిలా పురం పాఠశాలలో, 21,22వ తేదీన జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలోని ఆధార్ నమోదు కేంద్రాలలో ఆధార్ సేవలను కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉద్యమాల ఫలితంగానే గ్రంథాలయాల ఏర్పాటు

### శాఖ గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు.

ప్రజా భూమి, లేపాక్షి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఉద్యమాల వల్లనే జాతీయ స్థాయిలో గ్రంథాలయాల ఏర్పాటుకు శ్రీకారం జరిగిందని గ్రంథాల యాధికారి జయసింహా రాజు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన లేపాక్షి లోని శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరిగాయి. అందులో భాగంగా శనివారం జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యమ కారులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, గాడి చర్ల హరి సర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయాధికారి జయసింహరాజు మాట్లాడుతూ, గ్రంథాలయాలను ఏర్పాటు చేసేందుకు గొప్ప ఉద్యమాలు ప్రారంభమయ్యాయి అన్నారు. అందులో భాగంగా ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన గ్రంథాలయ ఉద్యమాల్లో ప్రముఖులు పాల్గొని గ్రంథాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల జీవిత చరిత్రలను గ్రంథాలయాధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, కార్యదర్శి రమేష్ ,పాఠశాల విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిశ్రమలపై అవగాహన

ప్రజా భూమి, లేపాక్షి



మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రధాన ఉపాధ్యాయులు సుబ్బారావు ఆధ్వర్యంలో పరిశ్రమల పరిశీలనకు వెళ్లారు. పాఠశాలలో 9, 10 చదువుతున్న విద్యార్థులు తూమకుంట పారిశ్రామిక వాడలోని ఆఫెరల్స్ బట్టల కర్మాగారం, మైక్రామ్ సిఎంసి కర్మాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అపరల్స్ కర్మాగారంలో బట్ట నుండి షర్టు ఏ విధంగా, ఎన్ని దశల్లో తయారు చేయాలో ప్రయోగాత్మకంగా వారు తెలుసుకున్నారు. తయారైన దుస్తులను ఏ విధంగా ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయాలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పిడి రామాంజనేయులు ,ఒకేషనల్ ఉపాధ్యాయులు కేజియ, నాగరత్న, ఉపాధ్యాయులు అశ్వర్థ నారాయణ, అనిత, మెర్సీ రాణి ,పటాన్ బాబా, దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణపు పనులు.

ప్రజా భూమి ,లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో లేపాక్షి పాత్రికేయులు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణపు పనులు శనివారం ప్రారంభమయ్యాయి. మండలంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ భవనం త్వరితగతిన పూర్తి చేసేందుకు పాత్రికేయులు తమ వంతు కృషి చేస్తున్నారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణంలో దాతల సహకారం మరువలేనిదని పాత్రికేయులు పేర్కొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం - ఒకరి అరెస్ట్

### - ఎక్సైజ్, ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పి.నాగమద్దయ్య, ఉమ్మడి అనంతపురం జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం పట్టణంలో ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. ఇందులో భాగంగా హిందూపురం స్టేషన్ పరిధిలో హిందూపూర్ నుండి నింకంపల్లి వెళ్ళు రహదారిలో అందిన సమాచారం మేరకు ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఓ నీలం రంగు ద్విచక్ర వాహనంపై హిందూపురం పట్టణంలోని మోడల్ కాలనీకి చెందిన రమేష్ అనే వ్యక్తి ఏడు బాక్స్ ల్లో హైవార్డ్స్ విస్కీ కర్ణాటక రాష్ట్ర మద్యం 672 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఫరూక్, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, రమణ, సతీష్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు ఆంజనేయులు, సురేష్,సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగధామ, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నట్లు సీఐ వివరించారు.

## ఉత్తమ వ్యక్తిత్వంతో ఉజ్వల భవిష్యత్తు :డీఎస్పీ మహేష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థులు, యువత ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మంచి వ్యక్తిత్వాన్ని అలవర్చుకుని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని హిందూపురం డీఎస్పీ మహేష్ సూచించారు. శనివారం పట్టణంలోని ఎన్. ఎస్. పి. ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రగతి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డీఎస్పీ మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థి దశలో జీవితాన్ని ఉల్లాసంగా గడుపుతూనే తల్లిదండ్రులు, గురువుల ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. కేవలం చదువు వల్లనే మహిళలు అనేక రంగాలలో రాణించవచ్చున్నారు. అలాగే సైబర్ నేరాలు, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం డీఎస్పీను, వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. అదే విధంగా జాతీయ పత్రికా దినోత్సవాన్ని నిర్వహించి, సమాజంలో పత్రికల పాత్ర, వాక్ స్వాతంత్ర ప్రాధాన్యతను తెలియజేశారు. అనంతరం విశ్వవిద్యాలయ పరీక్షల్లో బీఎస్సీలో మెరిట్ వచ్చిన విద్యార్థినులకు, ఉర్దూ భాషా సమితి అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, బీకాంలో మెరిట్ వచ్చిన విద్యార్థినులక, జీఎస్టీ అధికారి గిరిధర్, బీఏలో మెరిట్ వచ్చిన విద్యార్థినులకు, కళాశాల చరిత్ర అధ్యాపకులు, ఆకడమిక్ కోఆర్డినేటర్ శ్రీధర్ గోల్డ్ మెడల్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## హెచ్ఆర్సీ, లోకాయుక్తల తరలింపును ఆపండి- కాంగ్రెస్ ఇంచార్జ్ దాదాగాంధీ డిమాండ్

ప్రజాభూమి, అనంతపురము



రాష్ట్ర మానవ హక్కుల కమిషన్(హెచ్ ఆర్ సి), లోకాయుక్తలను అమరావతికి తరలించే విషయాన్ని మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ అనంతపురం అర్బన్ ఇంచార్జ్, పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు దాదా గాంధీ డిమాండ్ చేశారు. ఆయన శనివారం మీడియాతో మాటా ్లడుతూ, ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా అభివృద్ధి, అధికార వికేంద్రీకరణల ద్వారానే ప్రాంతాల మధ్య అసమానతలు తొలగిపోతాయని, శ్రీ బాగ్ ఒప్పందం, శ్రీకృష్ణ, శివరామ కృష్ణన్, బోత్సన్ కమిటీ నివేదికలు ఇదివరకే చెప్పి ఉన్నా యని, ఉమ్మడి ఏపీ రాష్ట్రం విడిపోయిన తర్వాత, ప్రస్తుత ఏపీలో వెనుకబడిన ప్రాంతాల పరిస్థితి.. ముఖ్యంగా అత్యంత వెనుకబడిన రాయలసీమ స్థితి మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు అయిందన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ లో మొదట అధికారంలోకి వచ్చిన టీడీపీ.. అమరావతి అభివృద్దే యావత్తు రాష్ట్ర అభివృద్ధిగా ముందుకు పోయిందని విమర్శించారు. తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధి కాదు కదా.. అమరావతి కూడా ఎక్కడికి వేసిన గొంగళి అక్కడే నిలిచిపోయిందని ఎద్దేవా చేశారు. ఆ తరువాత అధికారం లోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలనే నినాదాన్ని ఎత్తుకొని నిజాయితీగా ప్రయత్నం చేసిందని, కానీ తగినంత సమయం, కావాల్సినంత డబ్బు, కోర్టులలో వ్యాజ్యాలు వల్ల పూర్తిగా కార్యరూపం దాల్చలేదని, వికేంద్రీకరణలో భాగంగా వైసీపీ ప్రభుత్వం రాయలసీమలోని కర్నూలులో హైకోర్టును, న్యాయ అకాడమీ, లోకాయుక్త, హెచ్ఆర్సీలను ఏర్పాటు చేయాలని చిత్తశుద్ధితో ప్రయత్నం చేసిందన్నారు. అందులో లోకాయుక్త, హెచ్ఆర్సీలను ఏర్పాటు చేయగా, మిగిలిన హైకోర్టు, న్యాయ అకాడమీ ల ఏర్పాటు కోసం కావాల్సిన స్థల సేకరణ కూడా పూర్తి చేసిందనీ, అంతలోనే కొంతమంది కోర్టులలో వ్యాజ్యం వేసి అడ్డుకున్న కారణంగా హైకోర్టు, లా అకాడమీ ఏర్పాటు కార్యరూపం దాల్చలేదని గుర్తు చేశారు. నేడు తిరిగి అధికారం చేపట్టిన టీడీపీ కూటమి ప్రభుత్వం.. వెనుకటి విధానాన్ని అమలు చేస్తూ.. అమరావతి అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి అనే నినాదంలో భాగంగా ఉన్నఫలంగా రాయల సీమ నుంచి హెచ్ఆర్సీ, లోకాయుక్తలను అమరావతికి తరలించే దుర్మార్గానికి పూనుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యను రాయలసీమ వాసులు జీర్ణించు కోలేరన్నారు. "అంతేకాకుండా రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులపైనా దెబ్బ వేశారు. కనీసం హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులను, అనంతపురం జిల్లాలాంటి ఎడారి జిల్లాలకు ప్రాణప్రదమైన హెచ్.ఎల్.సి. ఆధునీకరణ పనులు, కడప స్టీల్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేయలేని దుస్థితి నెలకొంది. ఈ కారణంగా ప్రాంతాల మధ్య అసమానతలు పెరిగిపోతున్నాయి. అందుకే రాయలసీమ ప్రాంత ప్రజలు ప్రత్యేక రాయలసీమ నినాదాన్ని ఎత్తుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం హెచ్ఆర్సీ, లోకాయుక్తలను రాయలసీమ హక్కుగా భావించి, అమరావతికి తరలించడాన్ని వెంటనే ఆపాలి. చంద్రబాబు శ్రీశైలంలో చెప్పిన విధంగా రాయలసీమను రతనాల సీమ వైపు తీసుకుపోయి, రాష్ట్రం మరోసారి చీలిక వైపు వెళ్లకుండా చూడాలి. ఈ ప్రాంత ప్రజల ఆవేదన, అసహనాన్ని గమనించాలి. లేకుంటే మరొక్కసారి రాయలసీమ ఉద్యమం ఉవ్వెత్తున లేస్తుంది. అందులో దగా కోరు ప్రభుత్వాలు దగ్ధమైపోతాయి" ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు గాజుల వాసు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల పట్ల ప్రజల్లో అవగాహన తీసుకురండి

### - సైబర్ మోసాలు, రోడ్డు సేఫ్టీ, మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృత ప్రచారం చేయండి

### - పాల్తూరు పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

ప్రజాభూమి, అనంతపురము




సైబర్ మోసాలు, రోడ్డు సేఫ్టీ, మత్తు పదార్థాల అనర్థాలపై ప్రజల్లో అవగాహన తీసుకు రావాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. పాల్తూరు పోలీసు స్టేషన్ ను శనివారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్, పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణపై పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్, లాకప్ గదులను పరిశీలించి పోలీసు స్టేషన్లకు వచ్చే పిటీషనర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే ప్రతీ రికార్డు పక్కాగా ఉండేలా చూసుకోవాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లోని పరిస్థితులను సి.ఐ.ను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సరిహద్దు గ్రామాల్లో ప్రత్యేక నిఘా వేయాలన్నారు. ఇసుక, మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, నాటు సారా తయారీ, అమ్మకం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. బాల్య వివాహాలు, సాంఘిక దురాచారాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. జిల్లా ఎస్పీతో పాటు గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, ఉరవకొండ రూరల్ సి.ఐ చిన్న గౌస్, పాల్తూరు ఎస్సై మురారిలు ఉన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### -న్యాయ విజ్ఞాన సదస్సులోప్యానల్ న్యాయవాదులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ప్యానల్ న్యాయవాదులు కళావతి, నవేరా రెహ్మాన్, సంతోషికుమారిలు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆటోనగర్ సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల విద్యాలయాల న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ ఇందిరా అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తెలుసుకున్న అంశాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తెలియజేసి చైతన్యవంతులను చేయాలన్నారు. ఆటోల్లో ప్రయాణించే సమయాల్లో తప్పనిసరిగా సంబంధిత ఆటో నెంబర్ ను గుర్తుపెట్టుకోవాలన్నారు. అదే విధంగా బాల్య వివాహాలు చేయడం నేరమన్నారు. అలా ఎవరైనా గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవివాహాలు చేస్తుంటే స్త్రీ, శిశు సంక్షేమ అధికారులు, పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అలాగే దారిద్రరేఖకు దిగువ నుండి న్యాయ సహాయం అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి ఫీజులు చెల్లించకుండా కేవలం తెల్లకాగితంపై దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అర్హత ఉన్నవారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే తప్పనిసరిగా విద్యార్థులు విద్యాహక్కు చట్టం అమలు గురించి తెలుసుకోవాలన్నారు. 14 సంవత్సరాల వరకు విద్యార్థులకు నిర్బంధ విద్యను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు ముందుకెళ్లాలని తెలిపారు. గతంలో కంటే ప్రస్తుతం ఎన్నో మెరుగైన అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పద్మ, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు, లోక్ అదాలత్ శారద తదితరులు పాల్గొన్నారు.

## భక్త కనకదాసు 537 జయంతి మహాసభలను జయప్రదం చేయండి

### -కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు

ప్రజాభూమి ,రాప్తాడు



రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంచనాలతో రేపు అనంతపురం నగరంలో జరిగే భక్త కనకదాసు 537 జయంతి మహాసభలను కురుబలందరూ జయప్రదం చేయాలని కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు అన్నారు . శనివారం నియోజకవర్గ కేంద్రంలోని రాప్తాడులో కురువ సంఘం నాయకులు ఆధ్వర్యంలో సమావేశ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు కురుబలకు కనకదాస జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే లాంచనంగా నిర్వహిస్తుందని మాట ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రేపు అనంతపురం నగరంలో గుత్తి రోడ్డులో కల కేటీఆర్ ఫంక్షన్ హాల్ నందు భక్త కనకదాస 537 వ జయంతి మహాసభలను అట్టహాసంగా ప్రభుత్వమే నిర్వహిస్తున్నదని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సవిత ఎంపీ పార్థసారథి ఎంపీ నాగరాజు కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప సిపిఐ జగదీష్ హాజరవుతారని తెలిపారు . ఈ కార్యక్రమాన్ని జిల్లా కురువ సహోదరులు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కురుబలు రాజ్యాధికారి కోసం పాటుపడాలని సూచించారు . ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## కేసుల పరిష్కారానికి సహకరించండి

### -14న జాతీయ మెగా లోక్ అదాలత్

### - అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేసుల పరిష్కారానికి పోలీసులు, న్యాయవాదులు సహకరించాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ కోరారు. శనివారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో డిసెంబర్ 14వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ పై సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సాధ్యమైన మేర ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు అటు పోలీసులు ఇటు న్యాయవాదులు సహకరించాలన్నారు. ముఖ్యంగా పోలీసులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యం దిశగా కేసుల పరిష్కారానికి ముందుకెళ్లాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ లో ఉన్న కేసులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు అంశాలపై సిఐలు, ఎస్సైలతో చర్చించారు. న్యాయవాదులు రాజీమార్గం ద్వారా పరిష్కారమయ్యే కేసులను గుర్తించి లోక్ అదాలత్ కు సిఫార్సు చేసి పరిష్కారానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సుకుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వన్నెరప్ప, న్యాయవాదులు సుదర్శన్, నవేరా, భాగ్య, సీఐ జనార్ధన్ లతోపాటు హిందూపురం వన్ టౌన్, టూ టౌన్, రూరల్, అప్ గ్రేడ్, పరిగి, లేపాక్షి, చిలమత్తూరు ఎస్సై లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

### -అంధుల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. శనివారం పరిగి మండల పరిధిలోని కొడిగెనహళ్లి అంధుల ఆశ్రమ పాఠశాలలో లోక్ అదాలత్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు శివకుమార్ స్వామి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆదనపు జిల్లా జడ్జి మాట్లాడుతూ, సాధారణంగా దివ్యాంగులకు సకలాంగుల కంటే తెలివితేటలు అధికంగా ఉంటాయన్నారు. చూపు లేకపోయినా చూపు ఉన్న వారి కంటే జ్ఞానం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వైద్యులు పరీక్షించి ఇచ్చిన నివేదికను కలెక్టర్, హైకోర్టు దృష్టికి తీసుకెళ్లి అవసరమైన విద్యార్థులకు కంటి అద్దాలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా త్వరలోనే చెవి, ముక్కు, గొంతు కు సంబంధించి కూడా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. చూపు లేనంత మాత్రాన నిరాశకు గురి కాకుండా ఉన్నత ఆశయంతో ముందుకెళ్లి ప్రయోజకులుగా మారాలన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ విద్యార్థులకు బ్రూష్, పేస్టు, సబ్బులు, బిస్కెట్లు వితరణగా ఇవ్వగా సీనియర్ న్యాయవాది సుదర్శన్ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వెంకటేశ్వరరావు, ఏ ఎస్ ఐ లు శ్రీనివాసులు, బాలాజీ, లోక్ అదాలత్ శారద తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677